నవతెలంగాణ 1
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
మంగళవారం | 25 ఫిబ్రవరి 2025 | www.navatelangana.com

ఖేడ్ బస్టాండ్‌లో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీలు

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



నారాయణఖేడ్ పట్టణంలోని బస్టాండ్‌లో ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి సోమవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే మాట్లాడుతూ. బస్టాండ్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. బస్టాండ్‌ని అభివృద్ధి పరుస్తామని, బస్టాండ్‌లో తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా చూస్తామన్నారు. అలాగే రూ.20 కోట్లతో మున్సిపల్ పట్టణ అభివృద్ధికి నిధులు కేటాయించినట్టు చెప్పారు. అనంతరం సాయిబాబా గుడి వార్డులో సీసీరోడ్లు, సీసీ డ్రైన్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మెన్ దారం శంకర్ సేటు, ఆర్టీసీ సిబ్బంది పాండు తదితరులు పాల్గొన్నారు.

హద్నూర్ జాతరలో పాల్గొన్న ఎంపీ

నవతెలంగాణ-న్యాల్‌కల్



హద్నూర్ గ్రామ శివారులో వైభవంగా కొనసాగిన ఉజ్జీవ కూటముల జాతర సోమవారంతో ముగిసింది. జాతర చివరి రోజున జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్.. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయ కులతో యకలిసి పాల్గొన్నారు. ఎంపీతోపాటు పలువురు నాయకులకు నిర్వాహకులు సాదరంగా ఆహ్వానం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం జాతరలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కులమతాల అతీతంగా జాతర నిర్వహించుకోవడం సంతోషకరమని ఎంపీ అన్నారు. శాంతి మార్గంలో నడుచుకోవాలి.. బ్రదర్స్ జడ్సన్ అబ్రహం వాక్య సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డీసీసీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి భాస్కర్ రెడ్డి, మక్సుద్ అలీ, మాజీ ఉపాధ్యక్షులు గౌసోద్దీన్, రాములు, మాణిక్ రెడ్డి, మల్లన్న, ఆసిఫ్, నిర్వాహకులు స్వామి దాస్, యూత్ సభ్యులు ప్రణీత్, క్రైస్తవ సోదరులు యువకులు తదితరులున్నారు.

జిల్లా పరిషత్ ఆవరణలో మొక్కలు నాటిన అధికారులు

నవతెలంగాణ-సంగారెడ్డి



భేటీ బచావో భేటీ పడావో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో ఆడపిల్లలను చదివించాలి, రక్షించాలి, ఎదగనివ్వాలి, బతికనివ్వాలి అనే ఉద్దేశంతో జిల్లా పరిషత్ కార్యాలయంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం లో జిల్లా పరిషత్ సీఈఓ జానకి రెడ్డి, డిప్యూటీ సీఈఓ స్వప్న, జిల్లా సమన్వయకర్త పల్లవి,కార్యాలయం సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఆచార్య డిగ్రీ కళశాల క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-జహీరాబాద్

ఆచార్య డిగ్రీ కళాశాల 2025 క్యాలెండర్‌ను జహీరా బాద్ డిఎస్పి రామ్మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. సోమవారం స్థానిక డిఎస్పీ కార్యాలయంలో సిఐ శివలింగంతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ. ఉన్నత విద్యా ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందిం చాలని.. ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత తీసుకొని సమాజాన్ని చైతన్యం చేయాలన్నారు. మారుతున్న కాలమాన పరిస్థితుల అనుగుణంగా కాంపిటేటివ్ గైడెన్స్ ఇస్తూ ఉన్నత ఉద్యోగాలు పొందే విధంగా తీర్చిదిద్దాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ హరికుమార్, కళాశాల డైరెక్టర్లు ఎం.వెంకట్రాంరెడ్డి, జి.శ్రీనివాస్ రెడ్డి, అధ్యాపకులు నందు గౌడ్, నర్సింలు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో శ్రీ అక్షయ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి మల్కాపూర్ ఎక్స్ రోడ్‌లో గల శ్రీ అక్షయ జూనియర్ కళాశాల విద్యా ర్థులు ఎన్‌టీఏ నిర్వహించే ఆల్ ఇండియా జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. జేఈఈ మెయిన్స్ పేపర్ 2 ఫలితాల్లో కళాశాలకు చెందిన ఎస్.శ్రీ వర్ష 98.24 పర్సంటైల్ సాధించారు. జేఈఈ పేపర్ 1 ఫలితాలలో అపర్ణ 92.9, అభిరామ్, 87.8, ఆర్.పవన్ కుమార్ 87.29, దుర్గా సాయి మనోజ్ 84.98, సిహెచ్. భాగ్యలక్ష్మి 83.3, బి. వంశీ 82.2, బి. శ్రీ చరణ్ 81.7, వీరితో పాటు 70.0 పర్సంటైల్ పైన 20 మంది విద్యార్థులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీశైలం తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ వీరప్ప, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీశైలం, డైరెక్టర్లు భానుచందర్ రెడ్డి, రాజు గౌడ్, సుధాకర్ జోషి, అధ్యాపక బృందం అభినందనలు తెలియజేశారు.

ఆర్వో ప్లాంట్ మరమ్మతుల పరిశీలన



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో గల ఆర్వో ప్లాంట్‌ను మరమ్మత్తుల నిమిత్తం హెటిరో పరిశ్రమ హెచ్‌ఆర్ భాస్కర్‌రెడ్డి సోమవారం ప్రత్యేకంగా పరిశీలించారు. గత కొద్దిరోజులుగా ఈ ఆర్వో ప్లాంట్ రిపేర్‌కు నోచుకోకుండా ఉన్న విషయాన్ని నిర్వాహకులు, గ్రామస్తులు సంబంధిత పరిశ్రమ వర్గాల దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన వారు ఆర్వో ప్లాంట్ రిపేర్ నిమిత్తమై ప్రత్యేకంగా పరిశీలన కార్యక్రమాలు నిర్వహించారు. వెంటనే రిపేరు పనులు ప్రారంభిస్తామని శిథిలావస్థకు చేరిన భవనానికి సంబంధించి అవసరమైన చర్యలు తీసుకోవాలని నిర్వాహకులు హెచ్‌ఆర్ భాస్కర్ రెడ్డి దృష్టికి తీసు కువచ్చారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు యాదయ్య, సిహెచ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ పైపులైన్‌కు మర్మతులు

నవతెలంగాణ-మునిపల్లి



మండలంలోని మేళా సంగం గ్రామం వద్ద మిషన్ భగీరథ పైపు లైను పగిలి నీరు వృధాగా పోతున్నదని.. అదేవిదంగా నీరు కలుషితం అవుతున్నదని నవతెలంగాణ దినపత్రికలో ప్రచురితమైన అధికారులు స్పందించారు. లీకైన పైపులైన్‌కు సోమవారం మరమ్మత్తులు చేపట్టారు. దాంతో స్థానికులు హర్షం వ్యక్తం చేసారు.

కాంగ్రెస్ నాయకుల ముమ్మర ప్రచారం



నవతెలంగాణ-జహీరాబాద్

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి విజయానికి పార్టీ శ్రేణులు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. అందులో భాగంగా జహీరాబాద్ మండలంలోని దిడ్గి, కొత్తూరు, బుర్దిపాడ్, భూచినెల్లి, తుమ్మంట గ్రామాల్లో సోమవారం ఓటర్‌లను కలిసి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.నరసింహారెడ్డి, కొత్తూరు మాజీ సర్పంచ్ జగన్మోహన్, అక్బర్ హుస్సేన్, సీడీసీ డైరెక్టర్ మల్లారెడ్డి, ఇమామ్ పటేల్ పాల్గొన్నారు.

శ్రీ భవానీ శంకర స్వామి కళ్యాణ మహోత్సవం



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

మహాశివరాత్రి సందర్భంగా శ్రీ భవానీ శంకర స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్టు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్, మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి అన్నారు. మహాశివరాత్రి మహోత్సవ ఆహ్వాన పత్రికను ముఖ్య అతిథిగా హాజరై సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఈనెల 26న ఉదయం 3 గంటలకు రుద్రాభిషేకం, రాత్రి 8 గంటలకు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం రాత్రి 12.30 గంటల వరకు పూజా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. కావున భక్తులందరూ అత్యధిక సంఖ్యలో పాల్గొని దిగ్విజయం చేయాలన్నారు. 27న అన్న ప్రసాద వితరణ జరుగుతుందన్నారు.

గీతంలో ముగిసిన 'కళాభావన ఆలోచనల కళ' కార్యశాల



నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ హైదరాబాద్‌లో 'కళా భావన ఆలోచనల కళ' అనే అంశంపై ఇటీవల నిర్వహించిన రెండ్రోజుల కార్యశాల విజయవంతంగా ముగిసినట్టు కార్యక్రమ సమన్వయకర్తలు రమ్య గీతిక, ఏ.సంకీర్తన సోమవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఇది విద్యార్థుల సృజనాత్మక ఆలోచన, ప్రభావవంతమైన ఆలోచనల అభివృద్ధిపై అవగాహనను మరింతగా పెంచడానికి రూపొందించినట్టు వారు తెలిపారు. ప్రముఖ ఆర్కిటెక్ట్, అర్బన్ డిజైనర్, నాగపూర్ లోని ప్రియదర్శిని ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అండ్ డిజైన్ స్టడీస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నిశాంత్ హెచ్ మనాపురే ప్రధాన శిక్షకుడిగా వ్యవహరించారన్నారు. ఆర్కిటెక్చరల్ ప్రాజెక్టులపై అవగా హన ఏర్పరచడానికి, వాటిని విజయవంతంగా పూర్తిచేయడానికి శక్తివంతమైన సాధనంగా 'ఉన్నతంగా ఆలోచించడం' యొక్క ప్రాముఖ్యతను ప్రొఫెసర్ మనాపురే తొలి రోజు కార్యశాలలో నొక్కి చెప్పినట్టు తెలిపారు. కమ్యూనికేషన్ కళను మెరుగుపరచడంపై దృష్టి సారించి, విద్యార్థులు తమ ఆలోచనలను సమర్థవంతంగా తెలియ జేయడానికి వీలు కల్పించిందన్నారు. రెండోరోజు, థీసిస్ విద్యార్థుల కోసం రూపొందించిన ఇంటెన్సివ్, యాక్టివిటీ-ఆధారిత సెషన్ అని, ఇందులో ముఖాముఖి చర్చలు నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యశాల ఒక పరివర్తనాత్మక అభ్యాస అనుభవంగా నిరూపితమైందని, విద్యార్థులను విమర్శనాత్మక ఆలోచనా నైపుణ్యాలు, ఉచ్చారణలో స్పష్టత, వారి సృజనాత్మక దృక్పథాలను ఆచరణలోకి తీసుకురావడానికి ఆత్మవిశ్వాసంతో సన్నద్ధం చేసినట్టు కార్యక్రమ సమన్వయకర్తలు పేర్కొన్నారు.

సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టులకు...

రాజకీయ గ్రహణం



- గత ప్రభుత్వంలో రూ.4 వేల కోట్లు మంజూరు
- బీఆర్ఎస్ మొదలు పెట్టినందున ప్రాధాన్యతనివ్వని కాంగ్రెస్ ప్రభుత్వం
- 4 నియోజకవర్గాల్లో సాగునీరందని బీడు భూములు
- ప్రాజెక్టు పూర్తి చేయాలని సీపీఐ(ఎం) పోరాటాలు
- ప్రభుత్వంపై వత్తిడి తెచ్చేందుకు హరీశ్‌రావు పాదయాత్ర ప్లాన్
- తక్కువ ఖర్చుతో ఎక్కువ సాగునీరిచ్చేందుకు మార్పులు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సాగునీటి వనరుల్లేని ప్రాంతాలను సస్యశ్యామలం చేయాలన్న ఉద్దేశంతో చేపట్టిన సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల ప్రాజెక్టులకు రాజకీయ గ్రహనం పట్టింది. గత ప్రభుత్వం కాళేశ్వరం తప్ప మరే ప్రాజెక్టుకై పైసా ఖర్చు చేయలేదు. ఈ ప్రభుత్వమేమో పాత ప్రాజెక్టులకు నిధులివ్వట్లేదు. రెండు ఎత్తిపోతల పథకాల పనుల్ని అసెంబ్లీ ఎన్నికల ముందు అడావుడిగా ప్రారంభించారు. అంతలోనే ఎన్నికలొచ్చి ప్రభుత్వం మారింది. గత ప్రభుత్వం ప్రారంభించిన ప్రాజెక్టులు కావడంతో కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఆ తర్వాత తక్కువ ఖర్చులో ఎక్కువ సాగునీటిని అందించేందుకు మార్పులు చేస్తున్నామని ప్రకటించింది. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమీక్షించిన తర్వాత కూడా నిధులు రాలేదు. పనులు నడుస్తలేవు. ప్రభుత్వంపై వత్తిడి తెచ్చేందుకు బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు పాదయాత్రకు ప్లాన్ చేస్తున్నారు. ప్రాజెక్టుల్ని పూర్తి చేయాలని సీపీఎం కూడా అనేక రూపాల్లో ఉద్యమాలు నడుపుతోంది.

రూ.4 వేల కోట్ల వ్యయం... 3.84 లక్షల ఎకరాలకు నీళ్లు

బసవేశ్వర, సంగమేశ్వర లిఫ్టులు పూర్తయ్యి మెదక్, సంగారెడ్డి జిల్లా పరిధిలో 3.84 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందేందుకు వీలుంది. సింగూరు, మంజీరా రిజర్వాయర్లకు గోదావరి నీటిని తరలిస్తారు. బసవేశ్వర లిఫ్టు ద్వారా నారాయణఖేడ్, ఆందోల్, జహీరాబాద్, సంగారెడ్డి నియోజకవర్గాలకు సాగునీరు అందనుంది. నారాయణఖేడ్, మనురు, నాగిల్‌గిద్ద, కంగ్టి, కల్హేరు, సిర్గాపూర్, ఆందోల్ నియోజకవర్గంలోని రేగోడు, వట్‌పల్లి మండలాల్లో 1 లక్షా 65 వేల ఎకరాలకు నీటిని అందిస్తారు. ఇందు కోసం 8 టీఎంసీల నీటిని ఎత్తిపోస్తారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం రూ.1774 కోట్లు మంజూరు చేశారు. సంగమేశ్వర లిఫ్టు ద్వారా జహీరాబాద్, న్యాల్‌కల్, మునిపల్లి, కోహీర్, జరాసంఘం, మొగుడంపల్లి మండలాలు, సంగారెడ్డి నియోజకవర్గంలోని కొండాపూర్, సదాశివపేట, కంది, సంగారెడ్డి మండలాల్లో 2.19 లక్షల ఎకరాలకు సాగునీరు అందనుంది. 12 టీఎంసీ నీటిని ఎత్తిపోసే పనుల నిర్మాణం కోసం రూ.2500 కోట్ల వ్యయంతో ప్రాజెక్టు పనుల్ని ప్రారంభించారు. రెండు లిఫ్టు పథకాల పనులు పూర్తయ్యేందుకు రూ.4274 కోట్ల నిధుల్ని మంజూరు చేసిన గత ప్రభుత్వం 2022 ఫిబ్రవరిలో కేసీఆర్ శంఖుస్థాపన చేయగా ఎన్నికల ముందు హరీశ్‌రావు పనుల్ని ప్రారంభించారు. మనురు మండలంలోని బోరంచలో మొదటి పంప్‌హౌస్, కంగ్టి మండలంలోని రాంతీర్థ్ వల్ల రెండో పంప్‌హౌస్ నిర్మిస్తారు.



రాజకీయ కోణంతో ముందుకు సాగని పనులు

సంగమేశ్వర, బసవేశ్వర లిఫ్టు పథకాలు ఎంతో ప్రాధాన్యత కల్గి ఉన్నాయి. నారాయణఖేడ్, జహీరాబాద్, ఆందోల్, సంగారెడ్డి నియోజకవర్గాల్లోని సాగునీటి వనరుల్లేని ప్రాంతాలను సస్యశ్యామలం చేసే ప్రాజెక్టులను రాజకీయ కోణంలో నిర్లక్షం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో కాళేశ్వరం తప్ప మరే ప్రాజెక్టుకు నిధులివ్వలేదు. ఎన్నికల వేళ అడావుడిగా పనుల్ని ప్రారంభించారు. అంతలో ప్రభుత్వం మారడంతో కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ మొదలు పెట్టినందున వాటిని కొనసాగించడానికి ఇష్టపట్లేదు. రూ.4 వేల కోట్ల భారీ వ్యయం పెట్టడం సరైంది కాదని కాంగ్రెస్ బావిస్తుంది. తక్కువ వ్యయంతో ఎక్కువ సాగునీటిని ఇచ్చేందుకు ప్రాజెక్టుల్లో మార్పులు చేస్తామని చెప్పారు. ఏడాది వరకు ఈ రెండు ప్రాజెక్టుల్ని పట్టించుకోలేదు. ఒక దశలో రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. స్థానికంగా రాజకీయ పార్టీల వత్తిడి, రైతుల వ్యతిరేకత కనిపించే సరికి ప్రాజెక్టుల్లో మార్పులు చేస్తున్నాం తప్ప రద్దు చేయట్లేదని చెప్పారు. ఇటీవల ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జిల్లాకు చెందిన మంత్రి దామోదర రాజనర్సింహ, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలతో సమీక్ష జరిపి పనుల్ని ప్రారంభించాలని ఆదేశించారు. అయినా నిధులు ఇవ్వలేదు. మనురు మండలంలోని బోరంచ వద్ద మొదటి పంప్‌హౌస్‌ను నిర్మించి సింగూరు జలాశయం నుంచి బ్యాక్ వాటర్‌ను 8 టీఎంసీలను ఎత్తిపోసేలా లిఫ్టును నిర్మిస్తారు. గత ప్రభుత్వంలోనే ఇక్కడ కొంత సివిల్ వర్క్ ఇతర పనుల చేసి రూ.15 కోట్ల వరకు ఎంబీ రికార్డు చేశారు.

పాదయాత్రకు హరీశ్‌రావు ప్లాన్

తమ ప్రభుత్వం నిధులు మంజూరు చేసి పనులు మొదలు పెట్టిన సంగమేశ్వర, సబవేశ్వర లిఫ్టుల్ని పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్షం చేస్తుందని బీఆర్ఎస్ నేతలు విమర్శిస్తున్నారు. ప్రభుత్వంపై వత్తిడి పెంచేందుకు మాజీ మంత్రి హరీశ్‌రావు నాలుగు నియోజకవర్గాల్లోని గ్రామాల్లో పాదయాత్ర చేయాలని ప్లాన్ చేశారు. ఆ పార్టీ నేతలతో సమావేశం నిర్వహించి పాదయాత్ర గురించి ప్రకటించారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే పాదయాత్ర షెడ్యూల్ ప్రకటిస్తారంటున్నారు.

సాగునీటి వనరుల్ని పూర్తి చేయాలి: సీపీఎం

వెనుకబడిన నారాయణఖేడ్, జహీరాబాద్ ప్రాంతాలకు సాగునీరు అందించాలని సీపీఎం అనేక పోరాటాలు నడిపిందని ఆ పార్టీ నాయకులు అతిమేల మాణిక్, రాంచంద్రం అన్నారు. మెతుకు సీమ పేరిట సుదీర్ఘ పాదయాత్ర చేశామన్నారు. నారాయణఖేడ్, జహీరాబాద్ ఏరియా కమిటీల ఆధ్వర్యంలో ధర్నాలు, ఆందోళనలు చేసినట్లు తెలిపారు. సీఎం, మంత్రుల్ని కలిసి వినతిపత్రాలిచ్చామన్నారు. ప్రజా పోరాటాల ఫలితంగానే గత ప్రభుత్వం రెండు లిఫ్ట్ పథకాల్ని ప్రారంభించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిధుల్ని విడుదల చేసి ప్రాజెక్టుల్ని పూర్తి చేయాలని ఆందోళనలు చేస్తామన్నారు.

సివిల్ వర్క్ పనులు:జలెందర్ డీఈ

బోరంచ పంప్‌హౌస్‌కు సంబంధించిన పనుల్ని తొందరలోనే ప్రారంభిస్తాం. సివిల్ పనులు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లను కాంట్రాక్టు కంపెనీ చేస్తుంది. ఇటీవల మంత్రుల సమీక్ష నిర్వహించి పనులు ప్రారంభించాలని సూచించారు. త్వరలోనే పనులు జరుగుతాయి.

ప్యారానగర్‌ను మరో జవహర్‌నగర్‌గా మార్చొద్దు

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు
- డంపింగ్ యార్డ్ ఏర్పాటును వెంటనే ఉపసంహరించుకోవాలని హితవు

నవతెలంగాణ-పటాన్‌చెరు

జనావాసాల మధ్యన డంపింగ్ యార్డ్ నిర్మాణాలు చేపట్టి ప్యారా నగర్‌ను మరో జవహర్‌నగర్‌గా మార్చొద్దని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుమ్మడిదల మండలం నల్లవల్లి, ప్యారానగర్‌లో జిహెచ్‌ఎంసి చేపడు తున్న చెత్త డంపింగ్ యార్డ్ ఏర్పాటును వెంటనే ఉపసంహరించుకో వాలని డిమాండ్ చేస్తూ సోమవారం పటాన్‌చెరులోని ఐలా భవన్‌లో పార్టీ పటాన్‌చెరు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లా డుతూ.. నల్లవల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్యారానగర్ గ్రామంలో 152 ఎకరాల భూమిలో జిహెచ్‌ఎంసి పరిధిలో చెత్త వేయడానికి జిహెచ్‌ఎంసితో రామ్‌కి ప్రైవేట్ సంస్థ డంపింగ్ యార్డ్ నిర్మాణ పనులను చేపట్టిందన్నారు. గతంలో దుండిగల్ ఎయిర్ ఫోర్స్ కోసం 1500 ఎకరాలు, డిఆర్‌డిఓ కోసం 5000 ఎకరాలు భూ సేకరణ చేశారని.. ప్రజాభిప్రాయంతో భూసేకరణ చేయడం జరిగిం దని గుర్తు చేశారు. చుట్టుపక్కల ఉన్న రైతులకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా గ్రామంలో ఎలాంటి ప్రజాభిప్రాయ సేకరణ కోసం సమావేశం నిర్వహించకుండానే డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు ఏ రకంగా సిద్ధపడ తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ ప్రాంతంలో ఎలాంటి డంపింగ్ యార్డ్ నిర్మించవద్దని 13 గ్రామపంచాయతీల్లో తీర్మానాలు చేశాం న్నారు. విమానాలకు ఇబ్బందులు కలుగుతాయని ఈ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ నిర్మాణం చేపట్టవద్దని దుండిగల్ ఎయిర్ బేస్ కమాండర్ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు లేఖ రాశారని చెప్పారు. డంపింగ్ యార్డ్ ప్రాంతంలో తమ భూములు ఉన్నాయని కొంతమంది రైతులు హైకోర్టును ఆశ్రయించారని.. ఇందులో 750 ఎకరాల భూమిని సర్వే చేసి హద్దు బందులు చూపాలని అప్పటివరకు ఈ ప్రాంతంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని హైకోర్టు ఉత్తర్వులు సైతం ఇచ్చిందని గుర్తు చేశారు. కానీ రామ్‌కి, జిహెచ్‌ఎంసిలు నిర్మాణాలు చేపట్టడం ఎంత వరకు సమంజసమన్నారు. జిహెచ్‌ఎంసి చర్యల వలన నల్లవల్లి, ప్యార నగర్, కొత్తపల్లి, గుమ్మడిదల, మంబాపూర్ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్నప్పటికీ పోలీసు చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం వలన చుట్టుపక్క గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారన్నారు. 2019లో జిహెచ్‌ఎంసి పరిధి లో రోజుకు 35 టన్నుల చెత్త సేకరణ ఉంటే, ప్రస్తుతం రోజుకు 8 టన్నుల చెత్తను సేకరించడం జరుగుతుందని, రాబోయే రోజుల్లో అది 9000 టన్నులకు చేరే అవకాశం ఉందన్నారు. డంపింగ్ యార్డ్ నిర్మాణంతో చెరువులు కుంటల్లో ఉన్న నీరు పూర్తిగా కలుషితమయ్యే అవకాశం ఉందన్నారు. ప్రజలు కూడా అనారోగ్యం బారిన పడుతారన్నారు. డంపింగ్ యార్డ్ నిర్మాణ పనులను వెంటనే నిలిపి వేయాలని, ప్యారా నగర్ ను మరో జవహర్ నగర్ గా మారుస్తే సిపిఎం పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలన్నారు. ప్రస్తుతం బొంతపల్లి గుమ్మడిదల నల్లవల్లి ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పోలీసు చెక్‌పోస్టును వెంటనే ఎత్తివేయాలనిడిమాండ్ చేశారు. లేనిపక్షంలో పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి జి జయరాజ్ మాట్లాడుతూ.. డంపింగ్ యార్డ్ సమస్యపై పార్టీ ఆధ్వర్యంలో ఇప్పటికే గుమ్మడిదల, నల్లవల్లి గ్రామాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలకు మద్దతుగా నిలిచామన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద వందల మందితో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి ప్రజల మద్దతును కూడ గట్టుకోవడం జరిగిందన్నారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు ఉపసంహరించుకునేంత వరకు ఆందోళనను మరింత ముందుకు తీసుకెళ్తామన్నారు. సీపీఐ(ఎం) జిల్లా నాయకులు పాండురంగారెడ్డి మాట్లాడుతూ డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయాలని తీర్మానాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నరసింహులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాజయ్య, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అశోక్, మహిళా సంఘం నాయకురాలు లలిత, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే రాజయ్య మాట్లాడారు. సిపిఎం పటాన్ చెరు ఏరియా కమిటీ కార్యదర్శి బి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, కుమార్,శ్రీనివాస్ గౌడ్, నాగప్రసాద్, వీరారావు, సదాశివరెడ్డి, చంద్ర కిరణ్ సింగ్, కృష్ణ, సునీత, మూర్తి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



వయోవృద్ధుల సంక్షేమంపై న్యాయ అవగాహన

నవతెలంగాణ-సదాశివపేట



ఐసిఎఫ్ఏఐ న్యాయ విద్యా సంస్థ, ఐఎఫ్‌హెచ్‌ఈ, హైదరాబాద్ న్యాయ సహాయ సంఘం మరియు సంగారెడ్డి జిల్లా న్యాయ సేవా అధికారం (డిఎల్ఎస్ఏ) సంయుక్తంగా 'తల్లిదండ్రులు మరియు వృద్ధుల పరిరక్షణ, సంక్షేమ చట్టం, 2007' పై మండలంలోని పెద్దపూర్ గ్రామంలో న్యాయ అవగాహన శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జి మరియు డీఎల్ఎస్ఏ, సంగారెడ్డి జిల్లా కార్యదర్శి బి. రమేష్, ఐసిఎఫ్ఏఐ న్యాయ విద్యాసంస్థ యూజీ, పీజీ, పరిశోధనా విభాగాధిపతి (డీన్) డాక్టర్ వై. ప్రతాప్ రెడ్డి, గ్రామ కార్యదర్శి పాపయ్య, ఐసిఎఫ్ఏఐ న్యాయ సహాయ సంఘం ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. కన్నన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమం ద్వారా ఉచిత హెల్ప్‌లైన్ నంబర్ 14567 గురించి గ్రామస్థులకు అవగాహన కల్పించారు. సీనియర్ సిటిజన్లు, తల్లిదండ్రుల సంక్షేమానికి సంబం ధించిన చట్టపరమైన హక్కులను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిఎఫ్ఏఐ న్యాయ విద్యార్థులు వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పోస్టర్ ప్రదర్శన నిర్వహించారు. అందులో ఆయుష్మాన్ భారత్, రాష్ట్రీయ వయోశ్రీ యోజన, ప్రధాన్ మంత్రి వయ వందన యోజన వంటి పథకాలు మరియు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 41, హిందూ దత్తత మరియు పోషణ చట్టం, తల్లిదండ్రులు మరియు వృద్ధుల పరిరక్షణ చట్టం, 2007 వంటి నిబంధనలు చేర్చారు. డాక్టర్ కేసరి, ఐసిఎఫ్ఏఐ న్యాయ విద్యా సంస్థ ఫ్యాకల్టీ, మానవ జీవనంలో మూడు దశలు - బాల్యం, యౌవనం, వృద్ధాప్యం గురించి వివరించి, సీనియర్ సిటిజన్లు మరియు సూపర్ సీనియర్ సిటిజన్ల మధ్య తేడాలను వివరించారు. తల్లిదండ్రులు మరియు వృద్ధుల పరిరక్షణ చట్టంలోని సెక్షన్ 23 పై నాటిక (మైమ్ ప్రదర్శన) నిర్వహించారు. ఇకపై వృద్ధులు నేరుగా కోర్టులను ఆశ్రయించాల్సిన అవసరం లేకుండా, న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా న్యాయ సహాయం పొందవచ్చు అని వారు తెలిపారు.

వీస్యాండ్ అగ్రిగేట్స్ క్రషర్‌పై చర్యలు తీసుకోవాలి

- కబ్జాకు గురైన చెరువులు, కుంటలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి
- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నర్సిములు

నవతెలంగాణ- కంది



మండలంలోని ఏర్దనూరు గ్రామ శివారులో గల 231 సర్వేనెంబర్‌లో వీసాండ్ అగ్రిగేట్ క్రషర్ యాజమాన్యం కుంటలను ఆక్రమించిందని.. వాటిని ప్రభుత్వం తిరిగి స్వాధీన పర్చుకుని సదరు క్రషర్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నర్సిములు డిమాండ్ చేశారు. ఈ మేరకు నాయబ్ తహసీల్దార్‌కి సోమవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం నర్సిములు మాట్లాడుతూ.. ప్రభుత్వ భూములను, ఇరిగేషన్ చెరువులను, కుంటలను, కాలువలను కబ్జా చేసి క్రషర్‌లను ఏర్పాటు చేశారని.. అంతేకాకుండా క్రషర్ల నుంచి వచ్చే వేస్ట్ మట్టిని, రాళ్లను చెరువు కుంటల్లో నింపి ప్రజల జీవనంపై దెబ్బ కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సదరు క్రషర్ యాజమాన్యం కమ్మరికుంట, తుంకుంటలను ఆక్రమించి క్రషర్ వాహనాలు వెళ్లడానికి రోడ్లను సైతం ఏర్పాటు చేసుకున్నదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన చేపలను ఆ కుంటల్లో పెంచిన మత్స్యకారులు.. చేపలు పట్టడానికి వెళ్లినప్పుడు.. ఈ క్రషర్ బ్లాస్టింగ్ వలన ఎగిరి పడిన రాళ్ల తగిలి గాయాల పాలయ్యారన్నారు. బ్లాస్టింగ్ చేస్తున్నపుడు వచ్చే పొగ పక్కనున్న పంటలపై పడడంతో పంటలు నష్టపోయి రైతాంగం దివాలా తీస్తున్నదన్నారు. ఈ క్రషర్ యాజమాన్యాలు లాభాలకు అలవాటు పడి రైతులను, మత్స్యకారుల జీవనాధారాన్ని దెబ్బతీస్తున్నదన్నారు. యాజమాన్యం పైన వెంటనే చర్యలు తీసుకుని మత్స్యకారులకు, రైతులకు న్యాయం చేయాలని, లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎస్.శ్రీనివాస్ జిల్లా నాయకులు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

కలక్టరేట్ ఎదుట నిరసన.. వినతి

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి



జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టిడబ్ల్యూజేఎఫ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎల్గొయి ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం టీడబ్ల్యూజెఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం డిఆర్‌ఓ పద్మజ రాణికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ.. ఇళ్ల స్థలాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. ఇండ్లు , ఇళ్ల స్థలాలను మంజూ రు చేయాలని కోరారు. సంగారెడ్డి జిల్లాలో అర్హులైన జర్నలిస్టులను ఇళ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలన్నారు. చాలా చోట్ల ఇళ్ల స్థలాల సమస్య పెండింగ్లో ఉందన్నారు. జిల్లా మంత్రివర్యులు కలెక్టర్ చొరవ చేసుకొని జర్నలిస్టుల ఇళ్ల స్థలాల గురించి రెవెన్యూ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అక్రిడియేషన్ కార్డులు ఇప్పటికే రెండు సార్లు రెన్యువల్ చేసినందున వెంటనే కొత్త అక్రిడియేషన్లు ఇవ్వాలని కోరారు. జర్నలిస్టులకు ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా రిటైర్డ్ అయిన జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలు చేయాలన్నారు. కొత్త ఆరోగ్య భీమా పథకాన్ని ప్రవేశపెట్టి ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా అమలు చేయాలన్నారు. జర్నలిస్టుల కంట్రిబ్యూషన్‌ను ప్రభుత్వమే చెల్లించాలన్నారు. టీడబ్ల్యూజే ఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు మేకల కృష్ణ మాటాడుతూ.. రాష్ట్రంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, ఇందుకోసం ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ప్రత్యేక రక్షణ చట్టాన్ని తేవాలని కోరారు. అర్హత ఉన్న చిన్న, మధ్య తరహా పత్రికలను ఎంపానెల్మెంట్లో చేర్చాలని పేర్కొన్నారు. అక్రిడియేషన్ కార్డులు జారీ చేయడంలో మీడియో అకాడమీ ఘోరంగా విఫలమైందన్నారు. మార్చిలో జర్నలిస్టులు అందరికీ అక్కడే సెల్లు జారీ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఇళ్ల స్థలాలు ఇవ్వని ప్రాంతాల్లో వెంటనే ప్రభుత్వం స్థలాలను గుర్తించి పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యమంలో టీడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షులు సీలంకోటి సురేందర్, జిల్లా ఉపాధ్యక్షులు పంపలి సంతోష్, మణి కొండ బస్వరాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎలియ నవీన్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. శరత్ బాబు, దండు ప్రభు, సంగారెడ్డి డివిజన్ అధ్యక్షులు ఎస్. రాజు గౌడ్, కార్యదర్శి సీహెచ్. రాజ, పటాన్ చెరు డివిజన్ అధ్యక్షులు బాదిని శ్రీనివాస్, డివిజన్ కార్యదర్శి కొత్తకొండ సత్యం, సభ్యులు నరేందర్ రెడ్డి, కృష్ణ గౌడ్, దేవదాసు, జర్నలిస్టులు రవి, అనిల్, వీరేశం, అనిల్, దస్తగిరి పార్గొన్నారు.

ప్యారానగర్ డంపింగ్ యార్డ్‌ను వెంటనే రద్దు చేయాలి

నవతెలంగాణ-జహీరాబాద్



సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలంలోని ప్యారా నగర్, నల్లవల్లి గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం)జహీరాబాద్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో జహీరాబాద్ ఆర్డిఓ కార్యాలయ పరిపాలన అధికారికి వంశీ కృష్ణకు సోమవాకరం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జహీరాబాద్ ఏరియా కార్యదర్శి బి. రాంచందర్ మాట్లాడుతూ.. ప్యారానగర్ గ్రామంలోని 152 ఎకరాల భూమిలో ఏర్పాటు చేయనున్న డంపింగ్ యార్డను రద్దు చేయాలని, నిర్మాణ పనులు ఆపాలని పెద్ద ఎత్తున 13 గ్రామాల ప్రజలు పోరాటం చేస్తున్నారన్నారు. హైదరాబాద్ చెత్తను తీసుకువచ్చి ఈ ప్రాంతంలో వేస్తే.. ఇక్కడి గాలి, నీరు, భూములు మొత్తం కలుషితం అవుతాయ న్నారు. రోజుకు 2000టన్నుల చెత్తను టక్కుల ద్వారా తరలిస్తామని జిఎంసి అధికారులు చెబుతున్నారన్నాని.. దీని వల్ల ఈ ప్రాంతం మొత్తం కాలుష్యమై ప్రజా జీవనమే ప్రశ్నార్థకమవుతున్నదన్నారు. ఈ ప్రాంతంలో సుమారు 6 గొలుసు కట్టు చెరువులు కుంటలు ఉన్నా యని.. వాటి ద్వారా నర్సాపూర్ పెద్ద చెరువులోకి అక్కడి నుండి కాసాల చెరువు మరియు మంజీర నదిలోకి కాలుష్యం చేరుతుందన్నారు. నరసాపూర్ పెద్ద చెరువు కింద వేయి ఎకరాల ఆయకట్టు ఉందన్నారు. 175 హెక్టార్లలో నర్సాపూర్ ఫారెస్ట్ విస్తరించి ఉంది ఈ డంపింగ్ యార్డ్ తో మంజీరా నదితో పాటు చెరువులు కుంటలు పూర్తిగా కలుషితంగా మారే పరిస్థితి ఉందన్నారు. కాబట్టి ప్రభుత్వం పునరాలోచన చేసి.. డంపింగ్ యార్డ్‌ను రద్దు చేసుకోవాల న్నారు. ప్రజలకు, పర్యావరణానికి నష్టలేని ప్రాంతాలకు తరలించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సలీమోద్దీన్, తుల్జారాం, నర్సింలు, ముత్త బీర్, చంద్రయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

బాలికకు జిల్లా కలెక్టర్ పరామర్శ

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి మండలం పసల్వాడి గ్రామ సమీపంలోని డబుల్ బెడ్ రూమ్ గృహ సముదాయ సమీపంలో బాలికపై జరిగిన దురదృష్టకర సంఘటన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సోమవారం బాలిక గృహానికి స్వయంగా వెళ్లి పరామర్శించారు. సంబంధిత అధికారులతో సమావేశమై, దోషులను కఠినంగా శిక్షించేలా అన్ని చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. బాధితురాలి తల్లిదండ్రులను ఓదార్చి, నిందితుడి పై కఠినమైన చర్యలు తీసుకుని న్యాయం చేయిస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలో బాలికల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. స్కూళ్లు, కాలేజీల వద్ద పోలీసు నిఘా పెంచాలని, అవగాహన కార్యక్ర మాలు నిర్వహించాలని అన్నారు. గ్రామాల్లో మహిళా సంఘాలు, బాలల సంరక్షణ కమిటీలను బలోపేతం చేయాలన్నారు. మహిళా శిశు సంక్షేమ అధికాణి లలిత కుమారి మాట్లాడుతూ.. భరోసా కేంద్రం ద్వారా రూ.10,000, అలాగే శిశు సంక్షేమ శాఖ ద్వారా రూ.25,000 ఇప్పటికే అందించినట్టు తెలిపారు. బాలికకు మహిళా శిశుసంక్షేమశాఖ ద్వారా రూ.లక్ష పరిహారం అందించడం జరుగుతుందన్నారు.

కేతకి ఉత్సవాలపై ట్రైయినీ కలెక్టర్ రివ్యూ

నవతెలంగాణ-ఝరాసంగం



మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాల యంలో కేతకి బ్రహ్మోత్సవాల జాతరపై వివిధ శాఖలతో ట్రెయినీ కలెక్టర్ మనోజ్ సోమవారం రివ్యూ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేతకీ బ్రహ్మోత్సవాల్లో పారిశుద్ధ్యం లోపించకుండా పంచాయతీరాజ్, రెవెన్యూ, ఆర్డబ్ల్యూఎస్ శాఖలు నిరంతరం పర్యవేక్షణ బాధ్యతలు చేపట్టాలన్నారు. వివిధ మండలాల నుంచి వచ్చిన పంచాయతీ కార్యదర్శులకు పారిశుధ్య కార్యక్రమాలపై మూడు షిఫ్టులుగా విభజించి 11 లొకేషన్స్‌లో నిర్వహణ జరిగే విధంగా చూడాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు సూపర్వైజర్‌గా ఉంటూ వివిధ మండలాల నుంచి వచ్చు 100 మంది మల్టీపర్పస్ సిబ్బందితో పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జహీరాబాద్ మునిస్పాల్టీ సిబ్బంది షిఫ్ట్‌కు పదిమంది చొప్పున 30 మంది పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ తిరుమల రావు, డిఎల్పిఓ అమృత, ఎంపీడీవో సుధాకర్, డాక్టర్ రమ్య, ఎంపీఓ స్వాతి పాల్గొన్నారు.

దళితబంధు వెంటనే అమలు చేయాలి

నవతెలంగాణ-కంగ్టి



దళితబంధును వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ.. మండల పరిధిలోని వివిధ గ్రామాల దళిత బంధు లబ్ధిదారులు సుభాష్ చంద్ర బోస్ కూడలిలో సోమవారం ధర్నా నిర్వహించారు. వారికి సంఘీభావంగా మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్‌రెడ్డి ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో ఖేడ్ నియోజకవర్గ వ్యాప్తంగా 839 దళిత కుటుంబాలకు దళితబంధు పథకం మంజూరు అయిందన్నారు. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గ్రౌండింగ్ చేయకపోవడం ద్వారా దళిత కుటుంబాలు ధర్నా చేపట్టాయన్నారు. వెంటనే దళితబంధును లబ్ధిదారులకు అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో మాజీ ఎంపీపీ వెంకట్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు విశ్వనాథ్, ఫిదా దళిత బంధు లబ్ధిదారులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


జాతర ఏర్పాట్ల పరిశీలన



నవతెలంగాణ-వట్‌పల్లి

మండల కేంద్రంలో ఈనెల 26 నుంచి 28 వరకు జరగనున్న వెంకట కాజా దర్గా ఉత్సవాల ఏర్పాట్లను జోగిపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్ సోమవారం పరిశీలించారు. మొదటి రోజు ఉత్సవాల సందర్భంగా ఆయా గ్రామాల నుంచి వచ్చే ప్రజలకు సంబంధించి.. ఏ రూట్ వారికి ఆ రూట్‌లలోనే వారి వాహనాలను పార్కింగ్ చేసుకునే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఇప్పటికే వైద్య సిబ్బంది పంచాయతీరాజ్ ఇరిగేషన్ అధికారులను అప్రమత్తం చేసినట్టు చెప్పారు. ఆయా రాష్ట్రాల నుంచి వచ్చి భక్తులకు ట్రస్టు తరపున సౌకర్యాలను కల్పిస్తున్నట్లు భక్తులు వివరించారు. ఆయన వెంట ఎస్సై విటల్ స్ బి రమేష్ ఆశ్రమ భక్తులు తదితరులు ఉన్నారు.

చౌటకూర్ మండల స్పెషల్ ఆఫీసర్‌గా వసంత కుమారి



నవతెలంగాణ-చౌటకూర్

జిల్లా పశు వైద్య అధికారినిగా విధులు నిర్వహిస్తున్న ఎం.వసంత కుమారికి మండల స్పెషల్ ఆఫీసర్‌గా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఆమె సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ.. వేసవికాలం సమీపిస్తున్న వేళ నీటి సమస్య పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. స్పెషల్ ఆఫీసర్‌ను ఎంపీడీవో. కే.శంకర్, ఎంపీఓ శ్రీకాంత్, చౌటకూర్ పంచాయతీ కార్యదర్శి సందీప్ గౌడ్, జూనియర్ సహాయకులు ప్రీతం తదితరులు శాలువాతో సన్మానించారు..

రాజోలలో పారిశుధ్య పనులు

నవతెలంగాణ స్పందన

నవతెలంగాణ-న్యాల్‌కల్



రాజోలతోపాటు పలు గ్రామాల్లో పారిశుధ్య లోపించిందని.. అనేక సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నవతెలంగాణ దిన పత్రికలో ప్రచురితమైన వార్తకు రాజోల పంచాయతీ సెక్రెటరీ నందీశ్వర్ వెంటనే స్పందించారు. సోమవారం రాజోల గ్రామంలో పారిశుద్ధ్యం పనులు, బ్లీచింగ్ పౌడర్ వేసి పరిశుభ్రం చేయించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి నందీశ్వర్ మాట్లాడుతూ.. గ్రామాల పరిశుభ్రతకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ఘనంగా రాములు యాదవ్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-జహీరాబాద్

హుగెల్లి మాజీ సర్పంచ్ రాములు యాదవ్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహిం చారు. జహీరాబాద్ పట్టణంలోని రాములు యాదవ్ సొంత కార్యాలయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకులు, కార్మిక నాయకులు పెద్దసంఖ్యలో హాజరై పూలమాలలు, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. మాడికి మాజీ సర్పంచ్ హర్షద్ పటేల్ తన అనుచరులతో వచ్చి పూలమాల శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇస్మాయిల్, హనుమంతు, రాజు, నర్సింలు, చంద్రకాంత్, రాజిరెడ్డి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

రుద్రారంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



మండలంలోని రుద్రారంలో ప్రపంచ మేధావి, భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని జీఎంఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్ గుర్రపు మచ్చేందర్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సమావేశానికి రుద్రారం అంబేద్కర్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు నల్లవల్లి జైపాల్, బెగరి రమేష్ అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా మచ్చందర్ మాట్లాడుతూ.. అంబేద్కర్ కొందరివాడు కాదని అందరి వాడని అన్నారు. అంబేద్కర్ ఆర్థికవేత్త, సంఘసంస్కర్త, రాజకీయ నేతనే కాకుండా కుల మతాలకు అతీతంగా పోరాడిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. కొంతమంది రాజకీయ నాయకులు ప్రజల్లో కుల మతాల చిచ్చు పెడుతున్నారని.. వాటిని ఐక్యంగా తిప్పి కొట్టాల న్నారు. కాగా పేద విద్యార్థులకు జిఎంఆర్ ఫౌండేషన్ ఎల్లవేళలా సహాయ సహ కారాలు అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రారం అంబేద్కర్ సంఘం నాయకులు రత్నయ్య సామెల్, దావీద్, మణిక్యం, మచ్చెందర్, జైపాల్, సుదర్శన్, దేవయ్య, మణిక్యం, శ్రీనివాస్, రుద్రారం గ్రామ పెద్దలు ప్రభాకర్, విఠల్ రెడ్డి, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిజాంపూర్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం




నవతెలంగాణ-సదాశివపేట

నిజాంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 2005-2006 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. నాడు బోధించిన ఉపాధ్యాయులు సైతం ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. రిటైర్డ్ హెడ్మాస్టర్ ఎం. ఈశ్వరప్ప కార్యక్రమానికి అధ్యక్షత వహించి మొదటగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులందరినీ పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులందరూ ఆనాటి తరగతి గదిలో జరిగిన జ్ఞాపకాలను విద్యార్థులతో పంచుకున్నారు. విద్యార్థులు కూడా చిన్ననాటి స్మృతులను అధ్యాపకులతో పంచుకున్నారు. తదనాంతరం అందరూ కలిసి ఆప్యాయతతో భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈశ్వరప్ప, సౌభాగ్య, మహేందర్, రామ కృష్ణ, మరియు పూర్వ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

పదిలో 100శాతం ఉత్తీర్ణత సాధించాలి

నవతెలంగాణ-ఝరాసంగం



పదో తరగతి ఫైనల్ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని మండల ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సృజన్ విద్యార్థులకు సూచించారు. మండల పరిధిలోని ఎల్గోయి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను ప్రత్యేక అధికారిగా ఆయన సోమవారం సంద ర్శించారు. జిల్లాలోనే మొదటి స్థానంలో ఉత్తీర్ణతను సాధించాలని విద్యార్థులకు తెలిపారు. అందుకు ప్రణాళిక ప్రకారం సబ్జెక్టుల వారిగా అధ్యయనం కొనసాగించాలన్నారు.

రంజాన్ మాసం ఏర్పాట్లపై సమీక్షా సమావేశం

- ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

నవతెలంగాణ-సంగారెడ్డి



ముస్లింలు పవిత్రంగా భావించే రంజాన్ ఉపవాస దీక్షలు మార్చి 02 నుంచి ప్రారంభం కానున్న దృష్ట్యా ముస్లింలు ఇబ్బందులు ఎదుర్కోకుండా అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, ఎస్పీ రూపేష్‌లు.. ముస్లీమ్ మైనార్టీ పెద్దలు, జిల్లా అధికారులతో కలిసి రంజాన్ మాసం ఏర్పాట్లపై సమీక్ష సమావేశాన్ని సోమవారం నిర్వ హించారు. ముందుగా ముస్లీమ్ మైనార్టీ పెద్దలతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ముస్లింలు పవిత్రంగా భావించే రంజాన్ మాసంలో వారికి ఇబ్బందులు తలెత్తకుండా తాగు నీటి సరఫరా సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈద్గాలు మసీదులు ఉన్న ప్రాంతాలలో వెంటనే శానిటేషన్ పనులు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామాలు, పట్టణాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా గ్రామీణ మంచినీటి సరఫరా విభాగం అధికారులు.. మిషన్ భగీరథ అధికారులు అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. పైప్‌లైన్ లీకేజీలను గుర్తించి ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ కమిషనర్లకు వెంటనే అవసరమైన మరమ్మతులు చేపట్టా లన్నారు. ఈద్గాలు, మసీదులు ఉన్న ప్రాంతాల్లో శానిటేషన్ సమస్య తలెత్తకుండా అవసరమైన రకాల చర్యలు చేపట్టాలన్నారు. దోమల నివారణకు గ్రామాలు , పట్టణాల్లో ఫాగింగ్ చేయాలన్నారు. తాగునీటి సమస్య ముందుగానే గుర్తించి పరిష్కరించాలని, పైపులైన్ మరమ్మతులు ఉంటె ఆ విషయాన్ని ప్రజలకు ముందుగా తెలియ జేయాలని మిషన్ భగీరథ్ అధికారులను, మునిసిపల్ అధికారులను ఆదేశించారు. వంట గ్యాస్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని పౌరసరఫరా సఖ అధికారులను ఆదేశించారు. ఈద్గాలు ,మసీదు ప్రాంతాలను శుభ్రపరచాలని రంజాన్ మాసంలో రాత్రి సమయాలలో వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవసరమైన నిఘా ఏర్పాటు చేసి అవాంఛనీయ సంఘటన జరగకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టా లన్నారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాలలో, గ్రామీణ ప్రాంతాలలో ఇఫ్తార్ విందులు జరిగే ప్రదేశాలలో శానిటేషన్ సమస్య తలెత్తకుండా అవసరమైన పెద్ద డస్ట్ బిన్లను ఏర్పాటు చేసి వెంటనే చెత్తను తొలగించేలా మున్సిపల్, పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకొని శానిటేషన్ సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ముస్లింలు పవిత్రంగా భావించే రంజాన్ మాసం ఉపవాస దీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగిన ప్రభుత్వం తరపున అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సంజీవ్ రావు, జడ్పీసీఈఓ జానకిరెడ్డి, జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి దేవుజా, జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా, ముస్లీమ్ మతపెద్దలు జిల్లాలోని ఆర్‌డీఓలు, వివిధ మున్సిపాలిటీ మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు, ఎంపీవోలు, జమైత్ ఉల్మ ప్రెసిడెంట్ ముఫ్తి అస్లాం సుల్తాన్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్‌తో ప్రజల బతుకులు విధ్వంసం

- జిహెచ్ఎంసీ డీపీఆర్ రిపోర్ట్ బయట పెట్టాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్
- కలెక్టరేట్ ఏఓ పరమేశ్‌కి వినతి

నవతెలంగాణ-సంగారెడ్డి



ప్యారానగర్, నల్లవల్లి డంపింగ్‌యార్డ్‌తో 14 గ్రామాల ప్రజల బతుకులు విధ్వంసం అవుతాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్యారానగర్ - నల్లవల్లి డంపింగ్ యార్డ్‌ను వెంటనే రద్దు చేయాలని జిల్లా కలెక్టరేట్ ఏవో పరమేష్‌కి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల.. పర్యావరణం కలుషితమవుతుందన్నారు. పశు, జంతు సంపదతో పాటు మానవ మనుగడకే ప్రమాదం ఏర్పడుతుందన్నారు. ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా ప్రభుత్వం వ్యహవరించడం సరికాదన్నారు. జిహెచ్ఎంసి రాంకీ ప్రైవేట్ సంస్థకు ప్రయోజనం కోసమే ప్రజల ప్రాణాలను పణంగా పెడుతుందన్నారు. జిహెచ్ఎంసి డీపీఆర్ రిపోర్టును బయటపెట్టాలని డిమాండ్ చేశారు. జిహెచ్ఎంసీ చెత్త డంపింగ్ యార్డ్ ప్రజలకు నష్టం లేకుండా పర్యావరణానికి నష్టం లేకుండా జనావాసాలకు దూరంగా పెట్టేందుకు ప్రభుత్వం పరిశీల చేయాలన్నారు. డంపింగ్‌యార్డ్ రద్దు కోసం ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమిస్తున్నారని.. వారికి సీపీఐ(ఎం)సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ప్రజలు పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి.కృష్ణ. నాయకులు ప్రభు తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్‌యార్డ్‌ను వెంటనే రద్దు చేయాలి

నవతెలంగాణ-కంది, కొండాపూర్, సదాశివపేట







సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం నల్లవల్లి ప్యారానగర్ గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్‌ను వెంటనే నిలిపివేయాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయాల్లో సోమవారం వినతిపత్రాలు అందజేశారు. కందిలో నాయబ్ తహసీల్దార్‌కు, సదాశివపేటలో ఆర్ఐ అనంతయ్యకు, కొండాపూర్‌లో తహసీల్దార్‌కు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆయా మండలాల కమిటీల ఆధ్వర్యంలో వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కంది, కొండాపూర్‌లో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నర్సిములు, సదాశివపేటలో ఏరియా కార్యదర్శి ప్రవీణ్ కుమార్‌లు మాట్లాడుతూ.. ప్రజలకు ఎలాంటి సమా చారం ఇవ్వకుండా ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టకుండా.. ప్రజా నష్టం కలిగించే, పర్యావరణానికి హాని చేసే డంపింగ్ యార్డ్‌ను నివాసం ప్రాంతాల్లో ఎలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు. గత 18 రోజుల నుంచి అక్కడి ప్రజలు డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాడుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. డంపింగ్ యార్డ్ వల్ల 13 గ్రామాల ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. వ్యవసాయ భూములను తీసుకోని రైతులను రోడ్డుపై వేయడం దుర్మార్గమన్నారు. వ్యవసా యానికి పనికిరాని భూములు రాష్ట్రంలో చాలా చోట్ల ఉన్నా యని అక్కడ డంపింగ్ యార్డ్ వేసుకోవచ్చు అన్నారు. కాబట్టి వెంటనే ఈ డంపింగ్ యార్డ్‌ను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాల్లో కందలో పార్టీ మండల కన్వీనర్ ఎస్.శ్రీనివాస్, మండల నాయకులు రాజయ్య, కొండాపూర్‌లో పార్టీ మండల కార్యదర్శి కే.రాజయ్య, మండల కమిటీ సభ్యులు ఆసిఫ్ అలీ,శాఖ కార్యదర్శులు రామచంద్రయ్య అంజయ్య, సదాశివపేటలో ఏరియా కమిటీ సభ్యులు రమేష్ గౌడ్, నాయకులు మోహన్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

భ్రమరాంబికా కాలనీ సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని భ్రమరాంబికా కాలనీలో సీసీరోడ్ల పునర్ నిర్మాణం చేపట్టాలని, పార్కు పనులను వేగవంతం చేయాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అమీన్‌పూర్ మున్సిపల్ కార్యాలయంలో ఆర్వో మనోహర్‌కి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు వీరస్వామి మాట్లాడుతూ.. భ్రమరాంబికా కాలనీ ఏర్పడి 25 ఏండ్లు అవుతున్నా.. కనీస సౌకర్యాలు కరువయ్యాయన్నారు. గత 20 ఏండ్ల క్రితం వేసిన సీసీ రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నదన్నారు. దెబ్బతిన్న రోడ్లపై వర్షాలు వచ్చినప్పుడు నీళ్లు నిలవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. మరోపక్క కాలనీలో ఏర్పాటు చేస్తున్న పార్క్ పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు. అనేక కాలనీలో సీసీ రోడ్లను రెండుసార్లు వేయిస్తున్నారని, భ్రమరాంబికా కాలనీ విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. సంబంధిత అధికారులు భ్రమరాంబిక కాలనీలో సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కారం చేయాలని లేని పక్షంలో సీపీఐ(ఎం) తరపున పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, జిలాని, కిషోర్, రమణయ్య, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కెనరా బ్యాంకు సేవలను వినియోగించుకోండి

నవతెలంగాణ-జహీరాబాద్




కెనరా బ్యాంకు వినియోగదారులకు ఉత్తమమైన సేవలు అందించేందుకు అన్ని విధాల చర్యలు చేపట్టామని.. ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆ బ్యాంకు ఏజీఎం శ్రీనివాస్ అన్నారు. జహీరాబాద్ మండలంలోని కొత్తూరు గ్రామంలో నూతన బ్రాంచ్‌ను సోమవారం ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఈ సేవలను మరింత మెరుగు పరిచేం దుకు బ్రాంచ్‌ను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. కొత్తూరుతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన రైతులు, కార్మికులు వినియోగ దారులందరూ తమ బ్రాంచ్ నుంచి కావాల్సిన సేవలను వినియోగించు కోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్ర మంలో కొత్తూర్, జహీ రాబాద్ బ్రాంచ్ మేనేజర్లు తుల్జారాం, శ్రీకాంత్ సిబ్బంది పాల్గొన్నారు.

హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-సంగారెడ్డి



జోగిపేట ఎస్సీ కళాశాల (బాయ్స్) హాస్టల్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వైద్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు తన నివాసంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ.. జోగిపేట ఎస్సీ కాలేజ్ (బాయ్స్) హాస్టల్ వార్డెన్ నర్సింలు సరిగ్గా రావడంలేదని విద్యార్థులు ఆరోపిస్తున్నారని మంత్రికి తెలిపారు. వారానికి ఏదో ఒక రోజు వచ్చి సంతకాలు పెట్టుకొని బిల్లులు తీసుకొని వెళ్ళిపోతాడన్నారు. విద్యార్థుల సమస్యలు పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిం చడంలో చాలా దారుణ పరిస్థితి ఉందన్నారు. విద్యార్థుల సమస్యలు పట్టించు కోని వార్డెన్ నర్సింలును తక్షణమే సస్పెండ్ చేయాలని కోరారు. కనీసం పడుకునే గదిలో, కిటికీలకి, జాలీలు, గ్లాసులు లేవన్నారు. గదుల్లో కనీసం ఫ్యాన్లు కూడా లేవన్నారు. విద్యార్థులకు మంచినీటి సౌకర్యం లేదని.. వెంటనే కల్పించాలని కోరారు. హాస్టల్ ఆవరణలో ఉన్న సంపులలో కప్పులు వస్తున్నాయన్నారు. విద్యార్థులు బకెట్‌తోని సంపులో నుంచి నీళ్ల తీసుకోవడం జరుగుతుందన్నారు. హాస్టల్‌లో గదుల్లో కనీసం విరిగిపోయిన డోర్లు, కిటికీలు లేకపోయినా పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. వార్డెన్ సరిగా హాస్టల్‌కు రావట్లేదు కాబట్టి.. ఆయనకు ఈ సమస్యలు తెలియట్లేదన్నారు. విద్యార్థులకు గుడ్లు, అరటి పండ్లు ఇచ్చే పరిస్థితి కూడా లేదనారు. విద్యార్థులందరికీ సరిపోయేలా చికెన్ ఇవ్వట్లేదన్నారు. ఆర్ఓ వాటర్ ప్లాంట్ మరమ్మతులు చేయాలని కోరారు. హాస్టల్లో నిలుపుకున్న సమస్యలను వెంటనే పరిష్కరిం చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు, సాయి, కృష్ణ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.


ఓటు హక్కు వినియోగించుకునేలా వెసులుబాటు కల్పించాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



ఈనెల 27న నిజామాబాద్, కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్ పూర్వ జిల్లాలతో కూడిన కరీంనగర్ నియోజకవర్గ పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల పోలింగ్ జరగనున్న సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ప్రైవేట్ సంస్థలలో పని చేస్తున్న వారికి సంబంధిత యాజమాన్యాలు వెసులుబాటు కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి / కలెక్టర్ క్రాంతి వల్లూరు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 27న (గురువారం) ఉదయం 8.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు ఎమ్మెల్సీ పోలింగ్ కొనసాగుతుందని తెలిపారు. జిల్లాలోని వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక సంస్థలు, ఇతర అన్ని సంస్థల యాజమాన్యాలు, నిర్వా హకులు తమ సంస్థలలో పని చేసే పట్టభద్రుల నియోజకవర్గాలలో ఓటర్లుగా నమోదైన ఉద్యోగులు, కార్మికులకు ఓటు హక్కు వినియోగించు కునేలా సౌకర్యాలను కల్పించాలన్నారు. పోలింగ్ రోజున ఓటు హక్కు కలిగి ఉన్న వారు నిర్ణీత సమయంలోపు ఓటు వేసేందుకు వీలుగా వారికి విధులకు ఆలస్యంగా హాజరుకావడానికి అనుమతించడం, షిఫ్టుల సర్దుబాటు, తక్కువ పని గంటలు కేటాయించడం వంటి వెసులుబాటు కల్పించాలన్నారు.

సైబర్ మోసాల పట్ల అప్రమత్తపై అవగాహన



నవతెలంగాణ-కొండాపూర్

సమాజంలో పెరుగుతున్న సైబర్ క్రైమ్ పట్ల కొండాపూర్ పోలీసు స్టేషన్ పరిధిలోని తొగర్‌పల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు సీఐ వెంకటేశం సోమవారం అవగాహన కల్పించారు. క్రిప్టో బిట్కయిన్, పిరమిడ్ ఎంఎల్ఎం ఆదాయం మోసం, డిపాజిట్ స్కామ్ మోసం, మహిళా చట్టాలు, సైబర్ నేరాలు వాటి బారిన పడకుండా తీసుకో వాల్సిన జాగ్రత్తలను వివరించారు.సామాజిక మాధ్యమాల వినియోగం పెరుగుతున్న కొద్దీ అంతేవేగంగా సైబర్ నేరాల వలల్లో చిక్కుకుంటున్నారన్నారు. సమస్య వస్తే కుంగి పోకుండా ధైర్యంగా ఎదుర్కోవాలని.. ప్రతీ సమస్యను తల్లిద ండ్రులకు ఎప్పటికప్పుడు తెలియజేయా లన్నారు. అభం శుభం తెలియని చిన్నారులపై లైంగిక దాడులకు పాల్పడే వారికి పోక్సో చట్టం ప్రకారం జీవిత ఖైదు వంటి కఠిన శిక్షలు పడే అవకాశం ఉందని వివరించారు. ఇంట్లో, పాఠశాలల్లో, వీధుల్లో, పొరుగువారితో ఎదురయ్యే వేధింపులు అసభ్య ప్రవర్తన గురించి నిర్భయంగా తల్లిదండ్రులకు తెలియ చెప్పా లన్నారు. గుడ్ టచ్.. బ్యాడ్‌టచ్ అంటే ఏమిటో వివరి ంచారు. సమస్యను ధైర్యంగా చెప్పినప్పుడే పూర్తి భద్రత అం దించగలమని విద్యార్థుల్లో ధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై హరి శంకర్ గౌడ్, ఉపాధ్యాయులు, పిల్లలు పాల్గొన్నారు.

నరేందర్‌రెడ్డిని గెలిపించండి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



జరగబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలని సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం బొల్లారం మున్సిపల్ పరిధిలోని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పుల్లగూర్ల జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా ఓటర్లను అభ్యర్థిస్తూ కే బి ఆర్ కాలనీలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రజలకు ఏమి సహాయం చేసింది బి జె పి వాళ్లు తెలంగాణలో ఏమీ చేయలేరని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపిస్తే విద్యావంతులకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరం అయ్యే విధంగా కృషి చేస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డపోతారం మాజీ సర్పంచ్ ఎంపి అశోక్, మాజీ కౌన్సిలర్ చంద్రయ్య, విఠలాచారి, శంకర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.



బీరప్ప, మల్లన్న స్వామి ఉత్సవాల్లో నీలం మధు

నవతెలంగాణ-పటాన్ చెరు

మండలంలోని ముత్తంగి గ్రామంలో జరుగుతున్న మల్లన్న స్వామి, మల్లికార్జున స్వామి ఉత్సవాల్లో మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ జాతరలు ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి ని ప్రతిబింబిస్తాయన్నారు. గ్రామాల్లో ఉత్సవాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడంతో పాటు ప్రజలంతా ఐక్యమత్యంగా కలిసి ఉంటా రన్నారు. ఆ బీరప్ప, మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షులు పుల్ల కృష్ణ, చిల్వరి శ్రీనివాస్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, నాయకులు అశోక్, సంజీవ్, దానయ్య, సందీప్ యాదవ్, ప్రవీణ్, కృష్ణ చారి, మల్లేష్, రాజు, కాలి,శంకర్, ప్రవీణ్, దత్తు, నందు, గ్రామ పెద్దలు,ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE III ADDL. DISTRICT JUDGE SANGAREDDY DISTRICT : AT SANGAREDDY
I.A. NO 756 OF 2022
IN
OS.NO. 266 OF 2022
BETWEEN:
Shivaiah Gari Naga laxmi & others ...Plaintiffs
AND
Basireddy Mahipal reddy and Others, ...Defendants

NOTICE

To
R13) T.Rajender Singh S/o. Rajaram singh, Aged :47 year,occ: business R/o. H.No-5-144/1, M.G.Road, Patancheru Town, Sangareddy Dist , Telangana.
R14) Munipally Ramesh kumar S/o. Late.Munipally sitaramaiah, Aged :59 year,occ:Service, R/o. Plot 60,Golden Palms, Modi Builders, Near NSL Colony, Ameenpur, Sangareddy Dist , Telangana.
R15) Bhajanthri Sanjeev Rayudu S/o. Late.Bhajanthri venkata ramudu, Aged :63 year, occ: Service,R/o. Quarter no.2078/B, BHEL Township, Ramachandrapuram, Sangareddy Dist, Telangana.
R 17) Kovvuri Chandramouli S/o. Kovvuri Nagappa, Aged :46 year, occ: Service, R/o. H.No-25-12, Kakatiya Nagar, Ramachandrapuram, Sangareddy District, Telangana.

Take Notice that the Plaintiff filed the suit for Partition And Separate Possession against the Respondents/Defendants. The above case is posted on 12-03-2025 for your appearance. On that day you may appear before Hon'ble III Addl. District Judge, At: Sangareddy by 10.30 A.M. on 12-03-2025 either in person or through advocate. If you fails to appear on the said date and time before the said court the case will be decided in your absence.

// BY ORDER OF THE COURT //
J.Ram Reddy
P.Vivekanand
Advocates, Sangareddy.
Cell: 7013202031,9908239099

IN THE COURT OF THE HON'BLE III ADDL. DISTRICT JUDGE SANGAREDDY DISTRICT : AT SANGAREDDY
OS.NO. 266 OF 2022
BETWEEN:
Shivaiah Gari Naga laxmi and others ...Plaintiffs
AND
Basireddy Mahipal reddy and Others, ...Defendants

NOTICE

To
R13) T.Rajender Singh S/o. Rajaram singh, Aged :47 year,occ: business R/o. H.No-5-144/1, M.G.Road, Patancheru Town, Sangareddy Dist , Telangana.
R14) Munipally Ramesh kumar S/o.Late.Munipally sitaramaiah, Aged :59 year,occ:Service, R/o. Plot 60,Golden Palms, Modi Builders, Near NSL Colony, Ameenpur, Sangareddy Dist , Telangana.
R15) Bhajanthri Sanjeev Rayudu S/o.Late.Bhajanthri venkata ramudu, Aged : 63 year, occ: Service, R/o. Quarter no.2078/B, BHEL Township, Ramachandrapuram, Sangareddy Dist, Telangana.
R 17) Kovvuri Chandramouli S/o. Kovvuri Nagappa, Aged :46 year,occ:Service, R/o. H.No-25-12, Kakatiya Nagar, Ramachandrapuram, Sangareddy District, Telangana.

Take Notice that the Plaintiff filed the suit for Partition And Separate Possession against the Respondents/Defendants. The above case is posted on 12-03-2025 for your appearance. On that day you may appear before Hon'ble III Addl. District Judge, At: Sangareddy by 10.30 A.M. on 12-03-2025 either in person or through advocate. If you fails to appear on the said date and time before the said court the case will be decided in your absence.

// BY ORDER OF THE COURT //
J.Ram Reddy
P.Vivekanand
Advocates, Sangareddy.
Cell: 7013202031,9908239099

అడిషనల్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత



నవతెలంగాణ-మెదక్ టౌన్

టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా అడిషనల్ కలెక్టర్‌కి సోమవారం యూనియన్ నాయకులు వినతిపత్రం అందజేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న నిరసన కార్యక్రమంలో భాగంగా సోమవారం జర్నలిస్టులకు ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులందరికీ ముఖ్యంగా మెదక్ జిల్లాలో పని చేస్తున్న అందరి జర్నలిస్టులకు ఇంటి స్థలాలను ఇవ్వాలన్నారు. అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని, ఆరోగ్య కార్డులను ఇవ్వాలని కోరారు. జర్నలిస్టులపై దాడులను నివారణకు కమిటీ వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కమిటీ అధ్యక్షులు వికాస్, రాష్ట్ర కమిటీ నాయకులు శ్రీనివాస్, అక్రిడేషన్ కమిటీ సభ్యుడు జే శ్రీనివాస్, జిల్లా నాయకులు రహమత్ అలీ, మహిపాల్ పాల్గొన్నారు.

ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ విద్య కోసం కంప్యూటర్ల ప్రారంభోత్సవం

- జిల్లా విద్యాధికారి రాధాకృష్ణ



నవతెలంగాణ-వెల్దుర్తి

మాసాయిపేట్ మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ విద్య కోసం కంప్యూటర్లను జిల్లా విద్యాధికారి రాధాకృష్ణ ప్రారంభోత్సవం చేశారు. విద్యార్థులు ప్రాథమిక దశలోనే కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉన్నత చదువులో రాణించి అభివృద్ధి చెందుతున్న ప్రపంచంలో విద్యార్థులు ముందుండాలని సంకల్పంతో కంప్యూటర్లను ప్రారంభోత్సవం చేసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ సుదర్శన్ మూర్తి, ఎంఈఓ లీలావతి, మాసయ్యపేట్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ధర్మపురి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బాలమణి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉత్సవాలకు ముస్తాబైన రాజరాజేశ్వరి స్వామి దేవాలయం

నవతెలంగాణ-మనోహరాబాద్

మహా శివరాత్రి పండగను పురస్కరించుకుని మండలంలోని దేవాలయాలు సర్వాంగ సుందరంగా ముస్తాబు అవుతున్నాయి. మండలం లోని లింగారెడ్డిపేట గ్రామ శివారు లోగల అత్యంత పురాతనమైన శ్రీరాజరాజేశ్వరి స్వామి దేవాలయంతో పాటు చెట్లగౌరారం గ్రామంలోని చెల్మానాయగుట్ట దేవాయం మహా శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబవుతున్నాయి. దేవాలయం వద్ద విద్యుదీకరణ విద్యుత్ దీపాలతో అలంకరణ పనులను చేపట్టారు. మహాశివరాత్రి పండగను పురస్కరించుకుని లింగారెడ్డిపేట గ్రామంలోని శ్రీరాజరాజేశ్వరి స్వామి దేవాలయంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్టు నాయకులు శ్వేగోని పెంటాగౌడ్ తెలిపారు. 26న రాత్రి 8 గంటలకు స్వామి వారి ఊరేగింపు, 10 గంటలకు స్వామి వారి కళ్యాణం ఉంటుందని, 27న ఉదయం స్వామి వారికి అభిషేకం, మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. జాతర ఉత్సవాలకు లింగారెడ్డిపేట గ్రామంతో పాటు పలు గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని పెంటాగౌడ్ పేర్కొనారు.

కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలి









నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులను మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు కోరారు. సోమవారం మండల కేంద్రం హవేలి ఘనపూర్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి తరపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పథకాలే కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యాయ, పట్టబదుల అభ్యర్థులు గెలిపిస్తాయని అన్నారు.రాబోయే రోజులలో అన్ని విధాలుగా మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయడం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పరశురామ్ గౌడ్,జిల్లా నాయకులు బాలకిషన్ రావు, పవన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, పాల్గొన్నారు.

నవతెలంగాణ-నర్సాపూర్

త్వరలో జరగబోయే ఉమ్మడిమెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వైపు మళ్ళిందాన్ని ఓయూ జేఏసీ నాయకులు జోగినాథ్ యాదవ్, నిరుద్యోగ రాష్ట్ర నాయకులు బాల సాయి, హరి ప్రసాద్‌లు అన్నారు. సోమవారం నర్సాపూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఒకవైపు నిరుద్యోగుల మద్దతు నరేందర్ రెడ్డికి రోజురోజుకి పెరగడంతో మరోవైపు అధికార పార్టీలో నయా జోష్‌తో ఎక్కడికక్కడ నియోజకవర్గాల వారీగా పట్టభద్రులు సమావేశాలు నిర్వహిస్తూ మద్దతుని పెంచుకోవడంతో అందరి దృష్టి నరేందర్ రెడ్డి వైపు మళ్ళిందన్నారు. అల్ఫోర్స్ విద్యాసంస్థలు స్థాపించి ఎంతో మంది విద్యార్థులకు ఉన్నతస్థాయిలో నిలబెట్టిన ఘనత నరేందర్ రెడ్డికే దక్కుతుందాన్ని వారు పేర్కొన్నారు. మారిన ప్రస్తుత పరిణామాల దృష్ట్యా నరేందర్ రెడ్డి గెలుపు గ్రాఫ్ లో ముందజలోకి వచ్చారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో తొలుత అంతంత మాత్రాన ఉన్న అవకాశాలు నిరుద్యోగుల మద్దతుతో వివిధ ఓయూ సంఘ నాయకుల పర్యటనలతో ఒక్కసారిగా అల్ఫోర్స్ వైపు పట్టభద్రులు నరేందర్ రెడ్డి కి జై కొడుతున్నారు. కరీంనగర్ జిల్లాలో స్థానిక సెంటిమెంట్ తో ఇప్పటికే ముందంజలో ఉన్నాడు. నరేందర్ రెడ్డికి అన్ని విద్యాసంస్థల, యాజమాన్యాలు, వివిధ విద్యార్థి నిరుద్యోగ సంఘాలు అండగా నిలుస్తుండటంతో ఆయన గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులను కాంగ్రెస్ పార్టీ యువజన జిల్లా అధ్యక్షుడు పరశురామ్ గౌడ్ కోరారు. సోమవారం మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల యువజన సంఘం అధ్యక్షుడు రిజ్వాన్, సీనియర్ నాయకుడు ఆదిల్ పాషా, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మనోహరాబాద్

మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు మన్నె కళ్యాణ్ పేర్కొన్నారు. సోమవారం మనోహరాబాద్ మండలం కాళ్ళకల్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ప్రచారాన్ని నిర్వహించి అభ్యర్థిని గెలిపించాలని పట్టభద్రులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఒక సంవత్సరంలోనే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలను కల్పిందని త్వరలోనే నిరుద్యోగ నిర్మూలన కోసం అనేక ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృఢనిశ్చయంతో ఉన్నారన్నారు. పట్టభద్రులు అభివృద్ధి వైపే ఉంటారని అలాంటి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల యువత అధ్యక్షులు నవీన్ పాల్గొన్నారు.

నవతెలంగాణ.-తూప్రాన్

రాష్ట్రంలో యువతకు నైపుణ్యాల కల్పనకు స్కిల్ యూనివర్సిటీ ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్‌కు పట్టం కట్టండి. పట్టబద్రులకు నిరుద్యోగ జేఏసీ నేతలు రాష్ట్ర నాయకులు జోగినాథ్ యాదవ్, బాలసాయి హరిప్రసాద్‌లు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సోమవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ప్రతిక్షణం నిరుద్యోగుల పక్షాన నిలబడి పోరాటం చేస్తూ ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ ఒక ఏడాదిలోనే 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ వైపే పట్టద్రులు ఉన్నారన్నారు. పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు,ఈ కార్యక్రమంలో పట్టభద్రులు శ్రీకాంత్ బద్రునాయక్, శ్రావణ్, శివకుమార్, నరేందర్ , మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్లి యువకుడు మృతి

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

ప్రమాదవశాస్తు చేపల వేటకు వెళ్లి యువకుడు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. హవేలి ఘనపూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని మంజీరా నదిలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఉత్తరప్రదేశ్ కు చెందిన మహమ్మద్ షాబాద్ (37) మృతి చెందాడు. మృతుడు ఉపాధి కోసం మెదక్ పట్టణానికి వచ్చి జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో ఈ నెల 20న చేపల కోసం వెళ్లాడు. సాయంత్రం అయినా షాబాద్ ఇంటికి రాకపోవడంతో అతని బావమరిది దిల్ వర్ హుస్సేన్ ఇంటి యజమాని సమాచారం అందించాడు. ఈ క్రమంలో 22న సమీపంలో ఉన్న చెరువులు కుంటలు వద్ద వెతకగా ఫరీద్ పూర్ శివారులో ఉన్న మంజీరా నది వద్ద ద్విచక్ర వాహనం కనిపించింది. షాబాద్ ఆచూకీ కోసం హవేలిఘనపూర్ పోలీసులకు 22న అతని బావమరిది దిల్ వర్ హుస్సేన్ ఫిర్యాదు చేశాడు. సోమవారం ఉదయం మంజీరా నదిలో మృతదేహం కనిపించడంతో మృతు దేహాన్ని శవ పరీక్ష నిమిత్తం మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.

ఏటీఎంలో దొంగతనానికి ప్రయత్నం



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంలోని గోల్డెన్ చికెన్ సెంటర్ పక్కన గల యాక్సిస్ బ్యాంక్ ఏటీఎం నందు ఆదివారం రాత్రి సమయంలో గుర్తు తెలియని దొంగలు ఏటీఎంలోకి చొరబడి ఏటీఎం మెషిన్‌ని డామేజ్ చేసి డబ్బులు దొంగలించడానికి ప్రయత్నం చేసినారు. కానీ ఎటువంటి డబ్బులు రాలేదు ఇట్టి విషయమే యాక్సిస్ బ్యాంక్ ఛానల్ ఎగ్జిక్యూటివ్ నీరుడి యాదగిరి ఫిర్యాదు మేరకు నర్సాపూర్ ఎస్ఐ బి.లింగం సంఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మల్లన్నకు బోనాలు

- దర్శించుకున్న ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల పరిధి చేర్యాల గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి యాదవ సంఘం ఆధ్వర్యంలో బోనాలు అంగరంగ వైభవంగా సమర్పించారు. అనంతరం మల్లికార్జున స్వామి కళ్యాణం మహోత్సవం ఒగ్గు కళాకారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని సోమవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పాడిపంటలు బాగా పండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆలయ నిర్వాహకులు యాదవ సంఘం సభ్యులు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డిని శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చంద్ర గౌడ్, హరికృష్ణ, రమణ గౌడ్, రమేష్ గౌడ్, మోహన్ రెడ్డి, మాజీ మెదక్ మార్కెటింగ్ వైస్ చైర్మెన్ కోదండ కృష్ణ గౌడ్, ప్రతాప్‌రెడ్డి, అశోక్ గౌడ్, నమ్మే చందర్ శ్రీనివాస్ గౌడ్,పాల్గొన్నారు.

మల్లన్న జాతర ఉత్సవాల్లో పాల్గొన్న ఆవుల రాజిరెడ్డి



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల పరిధి చేరీల గ్రామంలో మల్లన్న దేవునికి యాదవ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా బోనాలు నిర్వహించారు. అనంత రం మల్లన్న కళ్యాణ మహోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పాడిపంటలు బాగా పండాలని కోరుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోనే 57 వేల ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ గుప్తా సొసైటీ డైరెక్టర్ పోలిరెడ్డి మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, టిపర్మెన్ కార్యదర్శి తలారి మల్లేష్ పట్టణ అధ్యక్షుడు అవసరం మల్లేశం సొసైటీ డైరెక్టర్ కృష్ణ గౌడ్ జగ్గ శంకర దుర్గా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు సౌకర్యం బాగుపడడం సంతోషంగా ఉంది

- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి

నవతెలంగాణ-శివ్వంపేట

జిల్లా కేంద్రమైన మేడక్ పట్టణానికి శివ్వంపేట మండలంలోని ఉసిరికపల్లి, పాంబండ, పోతులబోగూడ నుంచి వెల్దుర్తి మీదుగా ఏర్పాటవుతున్న డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తయి ఏడేనిమిది గ్రామాలు, గిరిజన తాండలకు రోడ్డు సౌకర్యం కలగడం ఎంతో సంతోషంగా ఉందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. నిర్మాణం పూర్తి చేసుకున్న ఉసిరికపల్లి, పాంబండ డబుల్ రోడ్డు పనులను స్థానిక నాయకులతో కలిసి రోడ్డు నిర్మాణం పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం ఆనంతారం చౌరస్తా నుంచి గోమారం మీదుగా చెంది, ఉసిరికపల్లి, పాంబండ వయా వెల్దుర్తి నుంచి మెదక్ పిల్లి కొట్టాల్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరి చేసి రోడ్డు పనులను ప్రారంభించారని గుర్తు చేశారు. మండలంలో మరిన్ని రోడ్లకు కూడ కేసీఆర్ ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరు అయి టెండర్లు కూడ పూర్తి చేసుకున్న గాని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు కూడ పనులు ప్రారంభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కల్లూరి వెంకటేష్, బీసీ సెల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మామిడి నర్సారెడ్డి,బుద్ధుల బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో తరగతులు

నవతెలంగాణ-నిజాంపేట

ప్రభుత్వ పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌తో తరగతులు ప్రారంభించారు. ఈ మేరకు మండల కేంద్రంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో మండల విద్యాధికారి సాంఘుని యాదగిరి ఆధ్వర్యంలో నూతనంగా తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. విద్యార్థులకు ప్రభుత్వం నూతంగా నిర్వహిస్తున్న ఏఐ తరగతుల కోసం సోమవారం నుంచి డిజిటల్ తరగతులు ప్రారం భిస్తున్న మన్నారు. విద్యార్థుల్లో కనీస అభ్యాసన సామర్థ్యాలు సాధించడానికి ఎఫ్ఎల్ఎన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ని ఉపయోగించి బోధన చేయడానికి పైలట్ ప్రాజెక్టు కింద 6 జిల్లాలు ఎంపిక చేయడం జరిగిందనీ అందులో మెదక్ జిల్లా ఒకటి అన్నారు. మెదక్ జిల్లాలో ఆరు పాఠశాలలను ఎంపిక చేయడం జరిగిందని అందులో నిజాంపేట ఎంపీపీ ఎస్ పాఠశాల కూడా ఉందన్నారు .విద్యార్థులకు విద్య సమర్థ్యం పెంచడం కోసం ఏఐ తరగతులు ఎంతగానో ఉపయోగ పడతయాన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెడ్మాస్టర్ అరుణ, ఉపాధ్యాయులు శ్రీకాంత్, రాజు, వెంకటేష్, రాజేందర్ లు పాల్గొన్నారు .



డీలర్లు నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

- జిల్లా వ్యవసాయ అధికారి విన్సెంట్ వినయ్ కుమార్



నవతెలంగాణ-నర్సాపూర్

ఎరువులు పురుగుల మందులను విక్రయించే డీలర్లు నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ అధికారి విన్సెంట్ వినయ్ కుమార్ అన్నారు. సోమవారం నర్సాపూర్ పట్టణంలోని పలు మందుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి విన్సెంట్ వినయ్ కుమార్ తో పాటు మండల వ్యవసాయ అధికారి దీపికలు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.. ఎరువుల దుకాణాల యాజమానులు కచ్చితంగా ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉండాలని ఎరువులు, పీఓఎస్ మెషిన్ ద్వారానే నిర్ణయించిన ధరలకే విక్రయించాలని డీలర్లు ఎప్పటికప్పుడు వ్యవసాయ శాఖ వారికి ఎరువుల పత్రాలను అందజేయాలని అన్నారు. అదే విధంగా నిలువ రిజిస్టర్ల రోజువారి అప్డేట్ చేయాలని యజమానులకు సూచించారు.

నల్ల పోచమ్మ షట్టర్లకు మొగ్గుచూపుని టెండర్ దారులు

- బహిరంగ వేలం రూ.27.12 లక్షలు
- వాయిదా పడిన షట్టర్ల టెండర్లు
- బహిరంగ వేలంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల వాగ్వాదం

నవతెలంగాణ-కౌడిపల్లి

తునికి నల్ల పోచమ్మ ఆలయం వద్ద వేలంలో షట్టర్లకు మొగ్గు చూపని టెండర్ దారులు ప్రభుత్వ లెక్కల ప్రకారం లక్షలల్లో ఆలయం వద్ద ఉన్న షట్టర్లకు గత పది ఏండ్ల నుంచి వేలం వేస్తున్న అప్పులు కట్టుకోలేక ఎవరు కూడా షట్టర్ల టెండర్లకు ముందుకు రాలేరు. సోమవారం మండల పరిధిలోని తునికి నల్ల పోచమ్మ బహిరంగ టెండర్ల వేలంకు టెండర్ దారులు ముందుకు రాలేదు. ఎట్టకేలకు రూ.18.30 లక్షలకు చల్ల కుమార్, టెంట్ హౌస్ వంట సామాగ్రి రూ.8.45 లక్షలకు పద్మనాభం, వెహికల్ పార్కింగ్ రూ.37 వేలకు ప్రవీణ్ తగ్గించుకున్నారు. మొత్తం రూ.27.12 లక్షలు టెండర్ వేలం జరిగింది. ఇదిలా ఉండగా ఆలయం వద్ద ఉన్న షట్టర్లు 1,2,3, వాటికి వేలం వేగార్ధాలు ఎవరు ముందుకు రాలేదు. దీంతో గంటపాటు టెండర్దారులు వేలంపాటలో పాల్గొంటారని ఎదురు చూసినప్పటికీ ఎవరు ముందుకు రాలేదు. కావున మూడు షెటర్లకు సంబంధించిన వేలంపాట వాయిదా వేస్తూ మహాశివరాత్రి తర్వాత వేలం నిర్వహిస్తామని ఈవో రంగారావు తెలిపారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య వాగ్వాదం

అమ్మవారి వద్ద ఆలయ సిబ్బంది పార్టీలు పక్కన పెట్టి పనిచేయకుంటే గొడవలు జరుగుతాయని , కొంతమంది కాంగ్రెస్ నాయకులు ఆలయం వద్ద తమది చెల్లుతుంది అన్నట్టుగా ఆలయ సిబ్బందితో పెత్తనం చెల్లించవద్దని బీఆర్ఎస్ నాయకులు వేలంలో ఆలయ సిబ్బందిపై వాగ్వాదానికి దిగారు. దీంతో కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకుల మధ్య కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. రాజకీయం పేరుతో ఆలయం వద్ద పెత్తనం చెలాయిస్తే ఊరుకోమంటూ బీఆర్ఎస్ నాయకులు ఆలయ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలయ ఆవరణలో ఉన్న వ్యవసాయ పొలాలు నాశనం అవుతున్నాయని చుట్టుపక్కల రైతులు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డిలు వేలంపాటలో అధికారుల ముందే ఆలయ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి శ్రీనివాస్, ఈవో రంగారావు, శ్రీనివాస్ రెడ్డి, మాజీ చైర్మన్లు గోపాల్ రెడ్డి, చల్ల మల్లేశం, సాయ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, మాణిక్య రెడ్డి, మాజీ కో ఆప్షన్ రహీం మాజీ ఉపసర్పంచ్ కొండల్ రెడ్డి, ప్రభు చారి , టెండర్ దారులు గ్రామస్తులు పాల్గొన్నారు.



కులం, మతం పేరుతో చేసే రాజకీయాలను నమ్మొద్దు

నవతెలంగాణ-నిజాంపేట

కులం, మతం పేరుతో రాజకీయం చేసే బీజేపీ పార్టీని పట్టభద్రులు నమ్మవద్దనీ మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంత రావు అన్నారు. ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలో పట్టభద్రుల సమావేశానికి హయారై మాట్లాడారు. బీజేపీ పార్టీనీ నమ్మి పట్టభద్రులు మోసపోవద్దని కాంగ్రెస్ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని పట్టభద్రులకు పిలుపునిచ్చారు. నరేందర్ రెడ్డి గెలిచిన వెంటనే నిరుద్యోగుల కోసం ఉచిత కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తానని తెలపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంజయ్య ముత్యాల సత్యనారాయణ రెడ్డి, చెప్పేట ముత్యం రెడ్డి, ఉన్నారు



గుడిసె కాలిపోయి.. కట్టు బట్టలే మిగిలాయి

- మమ్మల్ని ఆదుకోండి మహాప్రభో
- లింగోజీగూడ బాధితుల ఆవేదన



నవతెలంగాణ-శివ్వంపేట

ఇల్లు కట్టుకొందామంటే ఆర్థిక పరిస్థితి లేదాయె.. తన భార్య పిల్లలు ఉండడానికి గూడు కావాలంటే ఒక పూరి గుడిసెనైనా కట్టుకుని బ్రతుకుతుంటే అర్ధరాత్రి మంటలకు ఆహుతై "ఉన్న గుడిసె కాలిపోయింది, కట్టు బట్టలే మిగిలాయి మాకు, ఆదుకోండి మహాప్రభో " అంటూ బాధిత కుటుంబ సభ్యులు దీనంగా దాతల వైపు చూస్తున్న హృదయ విధాయకర సంఘటన మండలంలోని లింగోజీగూడ గ్రామంలో శనివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. గ్రామస్తు లు, బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన మాల భూమయ్యకు ఆరుగురు సంతానం. నాలుగో కొడుకైన మాల ప్రభాకర్‌ది కడు నిరుపేద కుటుంబం. రెక్కాడితే గాని డొక్కాడని దీనస్థితి. తన భార్య సోనితో కలిసి కూలీ పనులు చేసుకుంటున్న ప్రభాకర్ దంపతులకు ఇద్దరు చిన్న పిల్లలున్నారు. ప్రభుత్వ పాఠశాలలో కూతురు ఉదయశ్రీ 4వ తరగతి, కొడుకు హర్యాన్ 2వ తరగతి చదువుతుండగా రెక్కలు ముక్కలు చేసుకొని దంపతులిద్దరు పిల్లలని పోషించుకుంటుండగా తన భార్య సోని అనారోగ్యంతో బాధపడుతుండగా ఆమె ఆరోగ్యం నయం చేయించడానికి 15 రోజులుగా హాస్పిటల్‌లో ఉంటుండగా విధి వంచితానికి ప్రభాకర్ పూరి గుడిసె అర్ధరాత్రి మంటలకు ఆహుతై పోవడంతో నిరుపేద కుటుంబం రోడ్డున పడిపోయింది. కూలీ పనులు చేసుకుని బ్రతుకుతున్న ప్రభాకర్ పూరి గుడిసెలో ఉన్న బియ్యం, బట్టలు, గ్యాస్, పిల్లల పుస్తకాలు, నిత్యావసర వస్తువులు, భార్యభర్తల పాసుపుస్తకాలు, వంట సామాగ్రి సైతం మంటలలో కాలిపోవడంతో నిలువ నీడ లేకుండా పోయి నిరాశ్రయులయ్యారు. ఎవరైనా బుక్కెడు అన్నం పెడితే పిల్లలకు పెట్టుకుంటుంటిమి అని దీనంగా చూస్తున్నారు బాధిత కుటుంబం. ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలని, దాతలేవరైనా సహాయం అందించాలని ప్రాధేయపడుతున్నారు ప్రభాకర్, సోని దంపతులు.

సాయమందిస్తే పిల్లల్ని సాదుకుంటాం..



ఆకారణంగా పూరి గుడిసె తగలిగిపోయింది. బియ్యం, నిత్యావసర సరుకులు, బట్టలు అన్ని కాలిపోయాయి. ఎవరైనా దాతలు సాయమందిస్తే బుక్కెడు బువ్వ పెట్టి పిల్లల్ని సాదుకుంటాం.

మాల సోని

ప్రభుత్వం ఇల్లు కట్టించి ఇవ్వాలి



తన కుటుంబం ఆధారపడి ఉన్న నివాస పూరి గుడిసె కాలిపోయింది. నిరాశ్రయుల మయ్యాం. ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు కట్టించి ఇవ్వాలని వేడుకుంటున్నాం.

మాల ప్రభాకర్

నీటి సమస్య తీర్చిన పబ్బ మహేష్ గుప్త

నవతెలంగాణ-శివ్వంపేట

మండలంలోని పాంబండ గ్రామ శివారులోని మల్లన్న దేవాలయం వద్ద నీటి సమస్య ఉందని తెలిపిన వెంటనే స్పందించిన మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త తన స్వంతంగా బోరు మోటారును ఏర్పాటు చేయించి సోమవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి చేతులమీదుగా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పాంబండ మల్లన్న ఆలయం వద్ద భక్తులకు నీటి ఇబ్బందులు తీర్చడానికి బోరుమోటారును ఏర్పాటు చేయించినందుకు మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు అన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యే సునీతారెడ్డి మల్లిఖార్జున స్వామి జాతరకు ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, గ్రంధాలయ మాజీ చైర్మెన్ చంద్రాగౌడ్,జడ్పీ మాజీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



ముందస్తు అడ్మిషన్లకు ప్రభుత్వం అడ్డుకట్ట వేయాలి

- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జనార్ధన్



నవతెలంగాణ-సిద్దిపేట

శ్రీ చైతన్య, నారాయణ కళాశాలల ముందస్తు అడ్మిషన్లకు ప్రారంభం చేసిందని, విద్యా సంవత్సరం పూర్తి కాకముందే జిల్లాల్లో పీఆర్ఓలను పెట్టుకుని ప్రచారం నిర్వహిస్తూ తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి అడ్మిషన్లు తీసుకుంటున్నారని, అధికారులు, ప్రభుత్వం కార్పొరేట్ కళశాలల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఎడ్ల గురువరెడ్డి భవన్‌లో ఏఐఎస్ఎఫ్ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. నిబంధనలకు విరుద్ధంగా గ్రామాల్లో తిరుగుతూ అడ్మిషన్లు తీసుకుంటున్న వారిపై విద్యాశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సంగెం మధు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ వేల్పుల ప్రసన్న కుమార్, జిల్లా నాయకులు జక్కుల అనిరుద్, యాశీన్, కార్తిక్, నవీన్ పాల్గొన్నారు.

పబ్లిక్ టాయిలెట్స్‌ను శుభ్రం చేయించిన కమిషనర్



నవతెలంగాణ-దుబ్బాక

నవతెలంగాణ దినపత్రికలో ఈ నెల 23న ప్రచురితమైన "పబ్లిక్ టాయిలెట్స్ కంపు కంపు" అన్న కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. పట్టణంలోని పబ్లిక్ టాయిలెట్లను వెంటనే క్లీన్ చేయాలని మున్సిపల్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి ఆదేశించడంతో సోమవారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని రామసముద్రం,పెద్ద చెరువు కట్ట వద్దనున్న పబ్లిక్ టాయిలెట్స్‌లను పారిశుద్ధ్య కార్మికులు శుభ్రం చేశారు.ప్రజల సమస్యను వెలుగులోకి తెచ్చి, పరిష్కారానికి కృషిచేసిన నవతెలంగాణ దినపత్రికను పట్టణవాసులు, పలువురు అభినందించారు.

నవతెలంగాణ స్పందన

సురక్షా లెన్స్ మార్ట్, అప్టీకల్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణం కేంద్రంలోని అంగడి బజారులో నూతనంగా ఏర్పాటు చేసిన సురక్షా లెన్స్ మార్ట్, అప్టీకల్స్‌ను సోమవారం జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా యాజమాన్యానికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అనంతుల మల్లేశం, ప్రధాన కార్యదర్శి కోతి దాసు, మాజీ ఎంపీపీ కరుణాకర్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మెన్ పుర్మ వెంకట్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు ముస్త్యాల బాల నర్సయ్య,పార్టీ యూత్ నాలుగు మండలాల ఇంచార్జి శివగారి అంజయ్య, పట్టణ అధ్యక్షులు యాట బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేటలో పర్యటించిన కమాండర్ గురు ప్రీత్



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్, కళాశాల ప్రిన్సిపల్ సునీతతో బేగంపేట ఎయిర్ ఫోర్స్ వింగ్ కమాండర్ గురు ప్రీత్ సమావేశం అయ్యారు. భారత వైమానిక దళంలో రాణించాలనే దృక్పథం, ధైర్యం, దేశానికి సేవ చేయాలని ఉన్న యువత, విద్యార్థులు తమ విద్యను పూర్తి చేసిన తదనంతరం ఎయిర్ ఫోర్స్ లో చేరాలని ఆమె సూచించారు. అందుకు యువతకు ఎయిర్ ఫోర్స్ కోర్స్ పట్ల అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ పాల్గొన్నారు.

విద్యార్థినినీ అభినందించిన గురుకులాల డైరెక్టర్



నవతెలంగాణ-సిద్దిపేట

రాష్ట్రస్థాయి జీవశాస్త్ర ప్రతిభా పరీక్షలో ద్వితీయ స్థానం సాధించిన జడ్పిహెచ్ఎస్ ఘనపూర్, తొగుట మండలం విద్యార్థినినీ శీర్షికను హైదరాబాదులో ని గగనవిహార్‌లో గురుకులాల డైరెక్టర్ రమణ కుమార్, ఓపెన్ స్కూల్ డైరెక్టర్ శ్రీహరిలు మెమొంటో, నగదు బహుమతినీ అందించారు. ఈ సందర్భంగా విద్యార్థినిని జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి కల్లేపల్లీ శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారి నర్సయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంజలి, టీబీఎస్ఎఫ్ కోశాధికారి లింగ శ్రీనివాస్ లు అభినందించారు. ఈ కార్యక్రమంలో టీబీఎస్ఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అనిల్ కుమార్, నాగరాజులు , గైడ్ టీచర్ నవీన్ కుమార్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- డీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు బాకీ చంద్ర భాను



నవతెలంగాణ-మద్దూరు

ప్రభుత్వం నుంచి ఉపాధ్యాయులకు రావా ల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని. డీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షు డు బాకీ చంద్ర భాను, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని రేబర్తి పాఠశాలలో సోమవారం డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మండల సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు బాకీ. చంద్ర భాను, హాజరై ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి రావలసిన నాలుగు పెండింగ్ డీఏలను వెంటనే చెల్లించాలని, గత ప్రభుత్వంలో ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించలేదని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా వెంటనే ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బాధ్యులు బందారం నం^సింహులు, జుట్టు మల్లేశం, మహమ్మద్ రఫత్ ఉమర్, పి ప్రశాంత్ పాల్గొన్నారు.

ఇల్లు స్లాబ్ కూలి వ్యక్తి మృతి

- గజ్వేల్ మండలం అనంతరావుపల్లిలో ప్రమాదం
- ఇల్లు రిపేర్ చేస్తున్న సమయంలో స్లాబ్ నేలమట్టం
- ఇది యజమాని మృతి, మేస్త్రికి గాయాలు.


(ఫైల్)

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

ఇల్లు స్లాబ్ కూలి వ్యక్తి అక్కడికక్కడే మృతి ఈ సంఘటన గజ్వేల్ మండలం అనంతరావుపల్లి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. సైనికు ల కథనం ప్రకారం గ్రామానికి చెందిన ఆకుల ఎల్లయ్య (48) గతంలో నిర్మించిన ఇంటిని రిపేర్ చేసేందుకు పని మొదలెట్టాడు. రిపేర్ చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు ఇంటి పై కప్పు ఒక్కసారిగా కుళడంతో యజమాని ఎల్లయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. ఇంటి నిర్మాణం పనులు చేస్తున్న మరో ఇద్దరికి గాయాలయ్యాయి. స్థానికులు గమనించి క్షతగాత్రులను చికిత్స నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుకున్న గజ్వేల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పలువురికి కత్తి కార్తీక పరామర్శ



నవతెలంగాణ-దుబ్బాక

రోడ్డు ప్రమాదంలో ఇటీవల గాయపడ్డ దుబ్బాక పట్టణ కేంద్రంలోని 15 వార్డు కు చెందిన కేదారేశ్వర స్వామి ఆలయ అర్చకులు ప్రసాద్ శర్మను, మండల పరిధిలోని అచ్చుమాయిపల్లిలో అనారోగ్యంతో మరణించిన జల్లపల్లి ఎల్లవ్వ కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీకగౌడ్ సోమవారం పరామర్శించారు. ఆమె వెంట బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పల్లె రామస్వామి గౌడ్, కొత్త దేవిరెడ్డి, మహేందర్ గౌడ్, కామోజీ అనురాధ, ప్రభాకర్, అచ్చుమాయిపల్లి గ్రామాధ్యక్షుడు రామచంద్రం, సోషల్ మీడియా అధ్యక్షులు వరప్రసాద్, శంకర్, సురేష్, పోచయ్య, లచ్చయ్య పలువురున్నారు.

మహిళ మెడలో నుంచి పుస్తెలతాడు చోరీ

- దొంగను పట్టుకున్న స్థానికులు

నవతెలంగాణ-కొండపాక

మహిళ మెడలో నుంచి పుస్తెలతాడు చోరీ చేసి వెళ్తుండగా దొంగను స్థానికులు గమనించి పట్టుకున్న సంఘటన కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి శివారులోని రాజీవ్ రహదారిపై సోమవారం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. తిమ్మారెడ్డిపల్లి పరిధిలోని సార్లపల్లి గ్రామానికి చెందిన మల్లం నరసింహులు ఇంట్లో శుభ కార్యక్రమం ఉండగా వారి బంధువు నంగునూరుకు చెందిన సుగుణ ఆదివారం వచ్చింది. సోమవారం ఉదయం తిరిగి వెళ్లేందుకు సార్లవాడ నుంచి కొమరవెల్లి కమాన్ వద్దకు నడుచుకుంటూ వెళ్తున్న క్రమంలో ఆమెను వెంబడిస్తూ వచ్చిన ఒక వ్యక్తి కత్తి చూపి బెదిరిస్తూ ఆమె మెడలో నుంచి పుస్తెలతాడు తెంపుకొని పరారయ్యాడు. దాంతో ఆమె అరుపులు వేయడంతో ఈ విషయాన్ని గమనించిన అక్కడే ఉన్న స్థానికులు వెంబడించి చోరీకి పాల్పడిన వ్యక్తిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు.

ఆదాయం తగ్గట్టు ఖర్చులు

- మార్కెట్ యార్డ్‌లో రైతులకు అన్ని వసతులు
- మార్కెట్ యార్డు పరిధిలో రెండు మండలాలు





నవతెలంగాణ-గజ్వేల్

నియోజకవర్గ కేంద్రం గజ్వేల్ లో ఉన్న వ్యవసాయ మార్కెట్‌కు వస్తున్న ఆదాయం తగ్గట్టుగానే ఖర్చులు అవుతున్నాయి. గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ యార్డు పరిధిలో రెండు మండలాలు ఉన్నాయి. రెండు చెక్కు పోస్టులు ఉన్నాయి. మార్కెట్లో రైతులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేశాము. అంటూ గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ గ్రేడ్ వన్ కార్యదర్శి జాన్ వెస్లీతో నవ తెలంగాణ ముఖాముఖి.

నవతెలంగాణ: ఏటా మార్కెట్ బడ్జెట్ ప్రతిపాదన ఎంత..?

కార్యదర్శి: గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ యార్డు బడ్జెట్ ప్రతిఏటా రూ.4 కోట్ల 49 లక్షలు ప్రతిపాదన చేస్తాం. ఖర్చులు రూ 3 కోట్ల 39 లక్షల 06 ఉంటున్నాయి. మార్కెట్టు వస్తున్న ఆదాయంతోనే ఖర్చులు ముడిపడి ఉన్నాయి.

నవతెలంగాణ: ఏ ఏ సంవత్సరం ఎంతెంతా ప్రతిపాదించారు..?

కార్యదర్శి: 2023-24 గాను రూ.4 కోట్ల 49 లక్షలు, 2024 -25లో రూ.7 కోట్ల వరకు ప్రతిపాదనలు చేశాం. ఇందులో 2023-25 ఖర్చులు జనవరి 2025 జనవరి 31 వరకు ఖర్చులు పరిశీలన చెయ్యగా రూ.6కోట్ల 98 లక్షల 26 ఖర్చులయ్యాయి.

నవతెలంగాణ: సీసీఐ ద్వారా మార్కెట్టు ఎంత ఆదాయం వచ్చింది..?

కార్యదర్శి: సీసీఐ ద్వారా మార్కెట్‌కు ఆదాయం 2023-24 గాను 2 లక్షల 29 వేల క్వింటల్ల పత్తిని కొనుగోలు చేయగా దీని ద్వారా రూ.కోటి 59 లక్షలు ఆదాయం వచ్చింది. అదేవిధంగా 2024-25 లో రెండు లక్షల 84 వేల క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేయగా వీటి ద్వారా రూ.2 కోట్ల 11 లక్షల 32 వేల ఆదాయం వచ్చింది.

నవతెలంగాణ: గజ్వేల్ మార్కెట్ పరిధిలో ఎన్ని పత్తి మిల్లులు ఉన్నాయి..? వాటి ద్వారా ఎంత ఆదాయం వచ్చింది..?

కార్యదర్శి: గజ్వేల్ మార్కెట్ పరిధిలో మొత్తం ఆరు పత్తి మిల్లులు ఉన్నాయి. గజ్వేల్ మండలంలో నాలుగు పత్తి మిల్లులు, జగదేపూర్ మండలంలో రెండు పత్తి మిల్లుల ద్వారా కోటి 48 లక్షల 76 వేల ఆదాయం వస్తుంది.

నవతెలంగాణ: ప్రధానంగా మార్కెట్ యార్డ్‌లో ఏ ధాన్యాన్ని కొనుగోలు చేస్తారు..? దానిద్వారా మార్కెట్‌కు ఎంత ఆదాయం వస్తుంది..?

కార్యదర్శి: గజ్వేల్ మార్కెట్ యార్డ్‌లో వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తాము. దీని ద్వారా 2023 -24లో రూ.60 లక్షలు, 2024 -25లో రూ.కోటి 15 లక్షల 17వేల ఆదాయం వచ్చింది. రెండు మండలాల్లో 25 నుంచి 28 వరకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం. డిమాండ్‌తో పాటు గ్రామాల్లో దాన్యం పండిన విధంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం. 2023 -24 లో 29 వేల క్వింటలను కొనుగోలు చేశాము. అయితే 2024 -25లో 53 వేల 510 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చెయ్యగా దీని ద్వారా రూ.కోటి 15 లక్షల ఆదాయం వచ్చింది.

నవతెలంగాణ: మార్కెట్ పరిధిలో ఎన్ని చెక్పోస్టులు ఉన్నాయి..? వాటి ద్వారా ఆదాయం ఎంత..?

కార్యదర్శి: గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ పరిధిలో రెండు చెక్‌పోస్టులు ఉన్నాయి. ఇందులో జగదేపూర్ , ప్రజ్ఞాపూర్ లో ఏర్పాటు చేశాము. 2023- 24లో వీటి ద్వారా జగదేపూర్ చెక్‌పోస్టు ద్వారా, రూ.15 లక్షల 73, వేలు రాగా, ప్రజ్ఞాపూర్ చెక్ పోస్ట్ ద్వారా, రూ.9,80 వేల ఆదాయం వచ్చింది. 2024 -25 జనవరి 1 వరకు ప్రజ్ఞాపూర్ రూ.8 లక్షల 22 వేలు రాగా, జగదేపూర్‌లో రూ.32 లక్షల 4 వేలు వచ్చాయి.

నవతెలంగాణ: మార్కెట్ పరిధిలో ఎన్ని ట్రేడర్స్ ఉన్నాయి..? వాటి ద్వారా ఆదాయం ఎంత..?

కార్యదర్శి: మార్కెట్ పరిధిలో 59 ట్రేడర్స్ లైసెన్సులున్నాయి. వీటి ద్వారా 2023-24 గాను రూ.కోటి 32 లక్షల 72 వేలు రాగా, 2024-25 గాను రూ.కోటి 30 లక్షలు ఆదాయం వచ్చింది. మొత్తం తొమ్మిది రైస్ మిల్లులు ఉన్నాయి.

నవతెలంగాణ: వేజ్, నాన్ వెజ్ మార్కెట్లో ఎన్ని స్టాలు ఉన్నాయి..?

కార్యదర్శి: గజ్వేల్‌లో వేజ్ నాన్ వెజ్ మార్కెట్లో మొత్తం 242 స్టాల్ ఉండగా ఇందులో 110 కూరగాయలు, 52 మాంస విక్రయ కేంద్రాలు, పూలు పండ్లు 32 షాపులు ఉన్నాయి. అదేవిధంగా జగదేపూర్ మండలం గొల్లపల్లిలో పది వేల మెట్రిక్ టన్నుల గోదాములు ఉండగా గజ్వేల్ మున్సిపాలిటీలోని ముత్రాస్పల్లి వద్ద 10 వేల మెట్రిక్ టన్నుల గోదాములు ఉన్నాయి. గజ్వేల్ మార్కెట్ యార్డులో 9 మెట్రిక్ టన్నుల నిలువచేసే గోదాములు రెండు ఉన్నాయి. వీటి ద్వారా ఆదాయం సైతం ఒక్కొక్క దానికి రూ.లక్ష 80 వేల వరకు ఆదయం వస్తుంది. మర్కుక్ మండలం పాతూరు మార్కెట్లో రైతులకు ఉచితంగా మార్కెట్ ని ఏర్పాటు చేశామని నెలకు 50 వేల వరకు ఖర్చు వస్తుంది.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి సీపీఐ(ఎం) మద్దతు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని పట్టభద్రులు గెలిపించాలని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం సీపీఐ(ఎం) పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా కార్యాలయం కార్మిక కర్షక భవన్లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిత్యం మాతోన్మాద చర్యలతో ప్రజల మనోభావాలను ఆసరా చేసుకుని మభ్యపెడుతూ ఓట్లు దండుకుం టున్న మతోన్మాద బీజేపీని ఓడించాలని లక్ష్యంలో భాగంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు నరేందర్ రెడ్డికి మద్దతు ఇస్తున్నామని, బీజేపీని ఓడించగల కాంగ్రెస్ అభ్యర్థి, విద్యావంతుడైన వుట్కూరి నరేందర్ రెడ్డిని పట్టభంద్రులు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ నియోజకవర్గ పరిధిలోని నాలుగు పార్లమెంటు స్థానాలు బీజేపీ గెలిచినప్పటికీ ఇటీవల పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్లో రాష్ట్రానికి, ఈ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీలు ఏమాత్రం నిధులు తీసుకురా కపోగా, ఇచ్చిన హామీలకు అనుగుణంగా కనీసం ఏమీ సాధించలేకపోయారన్నారు. గత పది ఏండ్లుగా ప్రాతినిధ్యం వహిస్తూ ఏమాత్రం అభివృద్ధి చేయలేని ఇలాంటి వారికి ఓట్లు వేస్తే ఏమాత్రం అభివృద్ధికి పాటుపడరని, వారి అసమర్థతకు ఓటు వేసినట్టేనని అన్నారు. ప్రజాభివృద్ధికి ఏమాత్రం పాటుపడని ఇలాంటి మతోన్మాదులకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజల మీద భారాలు వేస్తూ ప్రజల కష్టార్జితాన్ని కొల్లగొడుతున్న బీజేపీని నిలవరించాల్సిన అవసరం ఉందని, ఈనెల 27న జరిగే ఎన్నికల్లో నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, సందబోయిన ఎల్లయ్య, శెట్టిపల్లి సత్తిరెడ్డి, గోడ్డు బర్ల భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, జాలిగాపు శిరీష పాల్గొన్నారు.

క్రికెట్ క్రీడాకారులకు టీ-షర్టు పంపిణీ



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండలంలోని వల్లంపట్ల, గ్రామ క్రికెట్ క్రీడాకారులను అభినందిస్తూ గ్రామానికి చెందిన దంత వైద్యులు బోయిని దయానంద్, క్రీడాకారులకు టీ-షర్టులను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్దూరు మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో ఇటీవల జరిగిన జిల్లా స్థాయి క్రికెట్ క్రీడల్లో వల్లంపట్ల క్రీడాకారులు మొదటి స్థానంలో కప్పు సాధించడంతో వారిని అభినందించారు. వారికి టీ-షర్టులను అందించినట్లు తెలిపారు. రాబోవు రోజుల్లో కూడా క్రికెట్ క్రీడల్లో గ్రామ క్రీడాకారులు మరిన్ని కప్పులు సాధించి ఊరికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన సూచించారు. దయానంద్‌ను క్రీడాకారుల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ రమేష్, సీనియర్ క్రీడాకారులు ఎండి రజాక్, గుండె గోని రాజు గౌడ్, భువనచంద్ర, పవన్, విజయ్, వినోద్, వినయ్, రాజేష్, క్రీడాకారుల తదితరులు పాల్గొన్నారు.

ఒకే కాన్పులో ముగ్గురికి జన్మనిచ్చిన మహిళ

- ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన కానుపు
- ఎంతో రిస్కుతో సురక్షితంగా డెలివరీ
- గజ్వేల్ ఆసుపత్రిసూపరింటెండెంట్ అన్నపూర్ణ రావు



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

తన ప్రాణాన్ని పణంగా పెట్టి పండంటి ముగ్గురు బిడ్డలకు ఓ మహిళ జన్మనిచ్చింది. ఈ సంఘటన ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి గజ్వేల్ పట్టణంలో సోమవారం చోటుచేసుకుంది. ఒకే కాన్పుకు ముగ్గురు పిల్లలు(ఇద్దరు మగ పిల్లలు, ఒక ఆడబిడ్డ)కు మహిళ జన్మనిచ్చింది. వివరాలకు వెళితే గజ్వేల్ నియోజకవర్గం ములుగు మండలంలోని అడవి మసీదు గ్రామానికి చెందిన నాగరత్న-భర్త నర్సింలు దంపతులు. వీరికి వివాహమై ఏడు సంవత్సరాలు అవుతుంది. సంతానం లేదని బాధపడుతున్న సమయంలో ఏకంగా ఒకే కాన్పులోనే ముగ్గురు పిల్లలు జన్మనిచ్చింది. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ మాట్లాడుతూ.. ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయన్నారు. ఇందులో భాగంగానే ముగ్గురు పిల్లలు జన్మించడం చాలా సంతోషమన్నారు. ఇందుకు కృషి చేసిన డాక్టర్ మంజుల, డాక్టర్ త్రివేణి అనస్థీషియా శుశిలా, అఫ్రోజ్, ఓటీ సిబ్బందిని అభినందించారు.

విజ్ఞాన విహారయాత్రలో కొడకండ్ల స్కూల్ విద్యార్థులు

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

విద్యార్థులకు చదువుతోపాటు విహారయాత్రలు కూడా ఎంతగానో ఉపయోగపడతాయని గజ్వేల్ మండలం కొడకండ్ల ప్రాథమిక పాఠశాల హెచ్ఎం మధునాల శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని కొడకండ్ల ప్రాథమిక పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ఫీల్డ్ ట్రిప్పు గజ్వేల్ తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విజ్ఞాన విహారయాత్రలో భాగంగా పరిసరాలను పరిశీలించి, విజ్ఞానాన్ని పెపొందించుకోవలనున్నారు. ప్రతిరోజు పుస్తకాలతో కుస్తీ ప్ పడుతున్న విద్యార్థులకు ప్రత్యక్షంగా వీక్షించడం ద్వారా వారికి ప్రాక్టికల్ నాలెడ్జి వస్తుందన్నారు. ఫీల్డ్ ట్రిప్ లో వరి,మొక్కజొన్న, పత్తి పొలా లను వీక్షించడం జరిగిందన్నారు. అందులో భాగంగానే వాగు గడ్డ హనుమాన్ టెంపుల్, పాండవుల చెరువు, సంగపూర్ లోని అర్బన్ పార్కులో ఉన్న మొక్కలను పరిశీలించడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ సంస్థలు తహశీల్దార్, ఆర్డీఓ, పోస్ట్ ఆఫీస్, బ్యాంకులను విద్యార్థులకు చూపించమన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో సంతోశంగా, ఉత్సాహం గా పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రేహాల, రాజమణి,వంట కార్మికులు నరసమ్మ, లక్ష్మీలు, తదితరులు పాల్గొన్నారు.



అన్ని పాఠశాలల్లో షీటీం ఫిర్యాదుల బాక్స్

- మహిళల భద్రతకు షీ టీం అండ

నవతెలంగాణ-కొండపాక

జిల్లాలోని అన్ని పాఠశాలల్లో షీ-టీం ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేయనున్నట్టు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్ పెక్టర్ దుర్గా వెల్లడించారు. కొండపాక మండలం ఖమ్మంపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం పలు అంశాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళల భద్రతకు షీ-టీం అండగా ఉంటుందని పేర్కొన్నారు. అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మువద్దన్నారు. అమ్మాయిలను ఎవరైనా అవహేళన చేసిన ఏ విధమైన ఇబ్బందులకు గురిచేసిన వెంటనే ఒక చిట్టి రాసి బాక్స్‌లో వేయాలని సూచించారు. దానికి సీక్రెట్ కీ షీ టీమ్ బృందం వద్ద ఉంటుందని వారు వారానికి ఒకసారి వచ్చి కి ఓపెన్ చేసి అందులో ఉన్న ఫిర్యాదులపై తగు చర్యలు తీసుకుంటారని తెలిపారు. సెల్ ఫోన్‌కు దూరం ఉండాలని సూచించారు. మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ విధుల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, సైబర్ నేరాలు, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి అవగాహన కల్పించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, సిద్దిపేట షీటీమ్ బృందం ఏఎస్ఐ కిషన్, మహిళ కానిస్టేబుల్ మమత, కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ. భరోసా సెంటర్ సిబ్బంది హరిత, సౌమ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



'మహిళల ఆర్థిక అక్షరాస్యత' పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సిద్ధిపేట కలెక్టరేట్

జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం మహిళా ఆర్థిక అక్షరాస్యత పెంచడానికి సంబంధించిన పోస్టర్‌ను జిల్లా అదన కలెక్టర్ గరీమా అగర్వాల్ , జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ అధికారి బి.హరిబా బులు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ.. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2016 నుంచి ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను(ఎఫ్ఎల్‌డబ్ల్యూ ఎస్) నిర్వహిస్తోంది. ఈ సంవత్సరం థీమ్ "మహిళల శ్రేయస్సు", ఆర్థిక ప్రణాళిక, సూక్ష్మ పొదుపులు, నష్టాలను తగ్గించడం , క్రెడిట్ వృద్ధిని పొందడం వంటి ఉపయోగం పడుతుందన్నారు. (ఎఫ్ ఎల్‌డబ్ల్యూ) 2025 కోసం లక్ష్యంగా సమూహాలు మహిళలు, ముఖ్యంగా గృహిణులు, పని చేసే మహిళలు, మహిళా పారిశ్రామి కవేత్తలు పెట్టుకు న్నామన్నారు. బ్యాంకులు, కస్టమర్ ఫెసిలిటేషన్ సెంటర్‌లు(సిఎఫ్ఎల్), ఆర్థిక అక్షరాస్యత కేంద్రాలు(ఎఫ్ఎల్‌సి), బిజినెస్ కరస్పాండెంట్‌లు (బీసీ) ఖాతా తెరవడం, మైక్రో సేవింగ్స్, (సీఐబిఎల్‌సి) స్కోర్ మెయింటెనెన్స్, నియంత్రిత సంస్థల నుండి క్రెడిట్ మద్దతు ప్రాముఖ్యతను వివరిస్తార న్నారు. అధనంగా, వారు గృహ బడ్జెట్, నెలవారీ పొదుపులు, రిస్క్ డైవర్సిఫికేషన్, బాధ్యతాయుతమైన రుణాలు, తిరిగి చెల్లింపు ప్రయోజ నాలను కవర్ చేస్తారని తెలిపారు. దీంతో మహిళలకు వారి ఆర్థిక నిర్వహణకు అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలతో సాధికారత కల్పించడం, వారి ఆర్థిక శ్రేయస్సు గురించి సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు.

ఎన్నికల్లో నాకే మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి

- నేటి వరకు ఉపాధ్యాయ, అధ్యాపకుల గొంతుకగా సమస్యలపై స్పందిస్తున్నాను
- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి



నవతెలంగాణ-చేర్యాల

ఫిబ్రవరి 27 న జరిగే వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరుగా నమోదైన ఉపాధ్యాయులు, అధ్యాపకులు తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. 2019 లో జరిగిన ఎన్నికల్లో గెలిచిన నాటి నుంచి నేటివరకు ఉపాధ్యాయుల, అధ్యాపకుల గొంతుకగా సమస్యలన్నింటిపై శాసన మండలిలో, శాసన మండలి బయట స్పందిస్తున్నానని తెలిపారు. రాష్ట్రంలో మొదటి పిఆర్సి ఆలస్యమవుతున్న సందర్భంలో 2020 మార్చి 5న ఇందిరాపార్కు వద్ద నిరాహారదీక్ష చేశానని, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరికి పిఆర్సి ప్రకారం 30శాతం వేతనాలు పెంచడానికి ప్రత్యేకంగా కృషి చేసినట్లు పేర్కొన్నారు. ప్రమోషన్స్ టెట్ సమస్య ప్రధాన అడ్డంకిగా ఉన్న సమయంలో ఢిల్లీకి వెళ్ళి యన్‌సిటిఇ చైర్మన్, సెక్రెటరీతో మాట్లాడి పరిష్కారం చేశామన్నారు. జూన్ 16న ఉపాధ్యాయ సంఘ నాయ కులతో పాటు ముఖ్య మంత్రిని కలిసి మాట్లా డటం వల్లనే బదిలీలు, పదో న్నతుల ప్రక్రియ వేగంగా పూర్తి చేశారని, పాఠశాలల్లో క్లీనింగ్, సర్వీసు పనుల కొరకు విద్యాశాఖ నుండి గ్రాంట్సు ఇవ్వాలని మూడేండ్లుగా శాసన మండలిలో ప్రస్తావించడం వల్లనే ఆరు స్లాబులలో గ్రాంట్సు మంజూరు చేశారన్నారు. సీపీఎస్ రద్దు కొరకు శాసన మండలిలో మండలి బయట జరిగిన అన్ని పోరాటాలలో పాల్గొన్నట్లు తెలిపారు. నల్లగొండ నుంచి సీఎం క్యాంపు కార్యాలయము (ప్రగతి భవన్) వరకు నాలుగు రోజులు నడక యాత్ర చేశామన్నారు. మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మరొకసారి ఎమ్మెల్సీగా గెలిపిస్తే నేటివరకు ఎమ్మెల్సీ బాధ్యతను ఎలా ఉపయోగించానో, అదే పద్ధతిలో ఉపాధ్యాయుల, అధ్యాపకుల సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికి పాటుపడుతామని తెలిపారు.

చెరువులో నుంచి బోరు మోటర్లను తొలగించాలి

-తహసీల్దార్‌కు పలు గ్రామాల రైతులు వినతి

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల మండలం కమలాయపల్లిలోని వగల రాయుని ఊట చెరువులో వేసిన 40 బోరు మోటార్లను తొలగించాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎండీ.సమీర్ హమ్మద్ ఖాన్‌కు చుట్టుపక్కల గ్రామాల రైతులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. చెరువులో బోరు మోటార్లు నడవడం వల్ల చెరువు చుట్టూ ఉన్న చిట్యాల, దొమ్మాట, అర్జున్ పట్ల, మైసంపల్లి, ఖానాపూర్, అంక్షపూర్ గ్రామాలలో ఉన్న బోర్లు గ్యాప్ ఇవ్వడంతో వందల ఎకరాల పంట పొలాలు ఎండిపోతున్నాయని తెలిపారు. వెంటనే వేసిన బోరు మోటర్లను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

అంకంపేట చెరువు నీళ్లను వదలాలి

-రోడ్డుపై బైఠాయించిన రైతులు

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్



మల్లన్న సాగర్ కాలువ ద్వారా చింతపడకు పెద్ద చెరువులోకి వచ్చిన నీళ్లను అంకంపేట గ్రామ చెరువులోకి వదలాలని కోరుతూ లక్ష్మీదేవిపల్లి రోడ్డుపై సోమవారం రైతులు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లా డుతూ.. ప్రస్తుతం పంటకు సాగునీరు ఎంతో అవసరమై ఇలాంటి పరిస్థితుల్లో గ్రామ చెరువుకు నీళ్ల వదలడం వల్ల పంటలకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చింతమడక చెరువు నుంచి నీళ్లను వదిలేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడిగా భరత్

నవతెలంగాణ-చేర్యాల



సిద్దిపేట జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన ఎస్ఎఫ్ఐ జిల్లా ఆరవ మహాసభలో చేర్యాల ప్రాంతానికి చెందిన తాడూరి భరత్ కుమార్‌ను జిల్లా ఉపాధ్యక్షుడిగా, మైసంపల్లి రాహుల్‌ను సహాయ కార్యదర్శిగా జిల్లా కమిటీ సభ్యులుగా లెనిన్, నాగపురి కిరణ్‌ను ఎన్నుకున్నారు.

రాష్ట్రస్థాయి జీవశాస్త్ర పరీక్షలో ప్రతిభా కనపరిచిన పి.శీర్షిక

నవతెలంగాణ-తొగుట



రాష్ట్రస్థాయి జీవశాస్త్ర పరీక్షలో పి.శీర్షిక ప్రతిభా కనపరిచారని ప్రదనోపాధ్యాయురాలు అంజలి హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలిపిన సమాచారం ప్రకారం మండలంలోని ఘనపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పి.శీర్షిక రాష్ట్రస్థాయి జీవశాస్త్ర ప్రతిభా పరీక్షలో ద్వితీయ స్థానం సాధించినట్లు తెలిపారు. హైదరాబాద్ నగరంలోని గగనవిహార్‌లో గురుకులాల డైరెక్టర్ రమణ కుమార్, ఓపెన్ స్కూల్ డైరెక్టర్ శ్రీహరి చేతుల మీదుగా మెమొంటో, నగదు బహుమతి ప్రధానోత్సవం అందుకోవడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, మండల విద్యా అధికారి నర్సయ్య, డీఎస్ఓ కల్లేపల్లి శ్రీనివాస్, టీబీఎస్ఎఫ్ కోశాధికారి లింగ శ్రీనివాస్ విద్యార్థినిని అభినందించారని తెలిపారు.

కరాటేలో దుబ్బాక విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-దుబ్బాక



విజన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఇండియా ఆధ్వర్యంలో హైదరాబాద్ సరూర్ నగర్‌లోని ఎల్‌బీ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 23న జరిగిన 'అంతర్జాతీయ స్థాయి కరాటే' పోటీల్లో దుబ్బాక, మిరుదొడ్డి మండలాలకు చెందిన 24 మంది విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ వ్యవస్థాపకులు, కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ తెలిపారు. అందులో భాగంగా 11 గోల్డ్, 9 సిల్వర్, 5 బ్రౌంజ్ మెడల్స్ లను సాధించారన్నారు. ఆత్మ రక్షణ కోసం కరాటే విద్య ఎంతో అవసరమని, ఆసక్తి కలిగిన వారు తనను సంప్రదించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను పలువురు అభినందించారు

ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పెండింగ్ జీతాలను ఇప్పించండి

నవతెలంగాణ-సిద్ధిపేట



తెలంగాణ సచివాలయ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షుడు గిరి శ్రీనివాస్ రెడ్డిని కలిసి భూసేకరణ విభాగంలో రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పెండింగ్ జీతాలు, కంటిన్యూషన్ జీవో గురించి వినతిపత్రం అందించినట్లు ఔట్సోర్సింగ్ జిల్లా అధ్యక్షులు యాదగిరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, సత్వరమే సమస్యలు పరిష్కరించడంలో సచివాలయ ఉద్యోగుల అధ్యక్షుడిగా మా పూర్తి మద్దతు ఉంటుందని తెలిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ ఔట్సోర్సింగ్ చైర్మెన్ పుల్ల గొర్ల రాజు రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజమల్లు, డివిజన్ కార్యదర్శి నవీన్, సాయిబాబా, రాజు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

నార్కోటిక్స్ డాగ్స్‌తో కిరాణా షాపుల్లో తనిఖీలు

నవతెలంగాణ-మద్దూరు



గంజాయి ఇతర మత్తు పదార్థాల నివారణకు మద్దూరు మండల కేంద్రంలో నార్కోటిక్స్ డాగ్స్‌తో మండల కేంద్రంలోని కిరాణా షాపులు, హోటల్లలో తనిఖీలు నిర్వహించినట్లు మద్దూరు ఏఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గంజాయి ఇతర మత్తుపదార్థాలు ఎవరైనా కలిగి ఉంటే అమ్మిన, విక్రయించిన వెంటనే డయల్ 100 లేదా తెలంగాణ యాంటీ నార్కటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్,1908 లేదా మద్దూరు పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మద్దూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది, డాగ్ స్క్వాడ్ సిబ్బంది, కానిస్టేబుళ్లు అజయ్ కుమార్, శ్యామ్ సుందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

రూపే డెబిట్ కార్డుతో ఉచిత ప్రమాద బీమా



నవతెలంగాణ-నంగునూరు

యూనియన్ బ్యాంక్ రూపే డెబిట్ కార్డు కలిగిన ఖాతాదారులకు రూ.2 లక్షల ఉచిత ప్రమాద బీమా సౌకర్యం లభిస్తుందని యూనియన్ బ్యాంక్ నంగునూరు శాఖ మేనేజర్ కటికాల అనిల్ తెలిపారు. యూనియన్ బ్యాంక్ నంగునూరు బ్రాంచ్‌లో ఖాతాదారుడైన కరెడ్ల రామచంద్రారెడ్డి ఇటీవల మృతి చెందాడు. ఇతని కుటుంబానికి రూపే డెబిట్ కార్డు ద్వారా రూ.2 లక్షల ప్రమాద బీమా మంజూరు అయింది. ఈ డబ్బులను రామచంద్రారెడ్డి ఖాతాలో నామినీ అయిన అతని భార్య కరెడ్ల నాగవ్వకు సోమవారం బ్యాంకు మేనేజర్ కటికాల అనిల్ అందజేశారు. అనిల్ మాట్లాడుతూ.. యూనియన్ బ్యాంకు డెబిట్ కార్డుతో ఖాతాదారు లు రూ.2 లక్షల ఉచిత ప్రమాద బీమాను పొందవచ్చునని తెలిపారు. సౌకర్యాన్ని పొందడానికి ఖాతాదారులు కచ్చితంగా రూపే డెబిట్‌కార్డును కలిగి ఉండాలన్నారు.

శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరగాలి

నవతెలంగాణ-జగదేవపూర్

మండల పరిధిలోని రాయవరం గ్రామాన్ని ఎస్ఐ చంద్రమోహన్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయి వాటిని అడ్డం పెట్టుకొని గొడవలకు దిగవద్దని శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడానికి గ్రామస్తులు సహకరించాలని సూచించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు తెలిపారు. గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించినట్లయితే, ఎవరన్నా అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే డయల్ 100కు కాల్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు గ్రామ యువకులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభకు తరలిన నాయకులు, పట్టభద్రులు

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

కరీంనగర్ జిల్లాలో సోమవారం జరిగే సీఎం రేవంత్ రెడ్డి సభకు హుస్నాబాద్ కాంగ్రెస్ నాయకులు, పట్టభద్రులు తరలి వెళ్లారు. హుస్నాబాద్ మండలంలోని 17 గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నిలబెట్టిన ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి మద్దతుగా తరలి వెళ్లారు. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మార్కెట్ వైస్ చైర్మెన్ బంక చందు, వెన్న రాజు, బొంగోని శ్రీనివాస్, సంఘ కుమార్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దాపూర్ గ్రామంలో వివాహిత అదృశ్యం

నవతెలంగాణ-సదాశివపేట

వివాహిత అదృశ్యమైన ఘటన సదాశివపేట మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దాపూర్ గ్రామంలోని గొల్ల మోహన్ ఇంట్లో గత ఆరు నెలలుగా శివరాజ్, నాగేశ్వరి దంపతులు నివాసం ఉంటున్నారు. అయితే సోమవారం ఉదయం శివరాజ్ పని నిమిత్తం బయటికి వెళ్లగా.. ఉదయం10 గంటల సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో నాగేశ్వరి ఇంటి నుంచి బయటికి వెళ్లిపోయింది. దాంతో చుట్టుపక్కల వేతికిన ఆచూకీ దొరకకపోవడంతో శివరాజ్ సదాశివపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ మహేష్ గౌడ్ తెలిపారు.

గ్రామ గ్రామాన జోరుగా బెల్టు షాపులు



- ఎన్నికల కోడ్ ఉన్న యథేచ్ఛగా బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయాలు
- అరికట్టడంలో ఎక్సైజ్ పోలీస్ అధికారులు విఫలం

నవతెలంగాణ-మద్దూరు

ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్న గ్రామ గ్రామాన, వాడవాడకు విచ్చలవిడిగా మద్యం బెల్టు షాపులు వెలిసిన వాటిని నియంత్రించడంలో ఎక్సైజ్ శాఖ అధికారులు, పోలీసులు, పూర్తిగా విఫలమయ్యారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. దూల్మిట్ట, మండలంలో దూల్మిట్ట, కూటిగల్, గ్రామాల్లో ఉన్న వైన్ షాప్‌ల ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం బెల్ట్ షాపులు ఏర్పాటు చేయించి, ప్రజలను మద్యానికి బానిసలుగా చేస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో విచ్చలవిడిగా వెలిసిన బెల్ట్ షాపులను నియంత్రించాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తూ వైన్ షాప్ యజమానులకు సహకరి స్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు ఉండడం వల్ల ప్రజలు ఉదయం, రాత్రులు తేడా లేకుండా మద్యానికి బానిసలై కుటుంబాల్లో ఎన్నో గొడవలు జరిగి ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్న సంబంధిత అధికారులు పట్టించు కోవడంలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైన్ షాప్ యజమానులు తమకు జేబులు నిండే విధంగా వైన్ షాప్‌లో దొరకని మద్యం బాటిల్లు బెల్ట్ షాప్‌లో దొరకడంతో మద్యం ప్రియులు బెల్ట్ షాప్‌ల వైపు వెళ్లడంతో బెల్ట్ షాప్‌ల నిర్వాహకులు అధిక ధరలకు విక్రయిస్తూ మద్యం బాబుల జేబులకు చిల్లులు పొడుస్తున్నారు. ఎప్పటికీ ఇలాగే నడుస్తున్న కనీసం ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌లో కూడా బెల్ట్ షాపులను నియంత్రించాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు, పోలీసులు నియంత్రిం చకుండా చోద్యం చూడడం పట్ల మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కోడ్ లోనైనా గ్రామాల్లో బెల్ట్ షాపులు లేకుంటే తమ వారు మద్యానికి దూరంగా ఉంటారని, కుటుంబా లలో ఎన్నో ఆశలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించ కుండా కఠిన చర్యలు తీసుకోవాలని, బెల్ట్ షాపులకు సహకరిస్తున్న అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

మహిళల ఉపాధికి ఇన్నోవేషన్ పార్క్

- జిల్లా కలెక్టర్ మనుచౌదరి

నవతెలంగాణ-కోహెడ



మహిళల ఉపాధికి ఇన్నోవేషన్ పార్క్ ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ మనుచౌదరి అన్నారు. సోమవారం మండలంలోని సముద్రాల గ్రామ రైతు వేదిక సమీపంలో 11 ఎకరాల భూ విస్తీర్ణంలో హుస్నాబాద్ ఇన్నోవేషన్ పార్క్ ఏర్పాటు ముందస్తు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైద్రాబాద్‌లోని ఐటీ హబ్ స్టార్టప్ కంపెనీలు హుస్నాబాద్ ఇన్నోవేషన్ పార్క్‌లో పలు యూనిట్లను స్థాపించి స్థానిక ఎస్‌హెచ్‌జీ మహిళలకు ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. పార్క్ నిర్మాణ పనులు ఐటీ హబ్ ఆవేశ సస్టేనబిలిటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పూర్తి కానున్నట్లు తెలిపారు. అలగే ఈ పార్క్‌లో జ్యూట్ బ్యాగ్స్, క్లాత్ బ్యాగ్స్, పేపర్ ప్లేట్స్, ప్లాస్టిక్ వేస్ట్‌తో టైల్స్ ఇటుకల తయారీ, ప్లాస్టిక్ రహిత వాటర్ బాటిల్ తయారీ ఇతరత్రా పరిశ్రమలు నెలకొల్పనున్నట్లు తెలిపారు. విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రణాళిక రూపొందించి ఎస్టిమేషన్ తయారు చేసి కనెక్షన్ ఇవ్వాలని విద్యుత్ శాఖ ఏఈకి తెలిపారు. నీటి కొరకు బోరు బావులు తవ్వించాలని నీరు పడనట్లయితే మిషన్ భగీరథ పైప్‌లైన్ వేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తి కాగానే భూమి పూజ చేసి పార్క్ పనులు మొదలు పెట్టాలన్నారు. భూ సమస్యలు ఎదురైతే రెవెన్యూ అధికారులు పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామ్మూర్తి, అడిషనల్ ఆర్డీవో మధుసూదన్, ఆవేశ సస్టేనబిలిటీ ఫౌండేషన్ ప్రతినిధి అక్షయ్, తహశీల్దార్ సురేఖ, ఏపీఎం తిరుపతి, ఎస్సై అభిలాష్, తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్‌కు రూ.5 కోట్లు మంజూరి

- సీసీ రోడ్లు, మురికి కాల్వల నిర్మాణానికి ప్రాధాన్యత
- పెండింగ్ పనుల కోసం స్థానిక ఎమ్మెల్యే కేసీఆర్ ఫాంహౌజ్ వీడాలి
- డీసీసీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి

నవతెలంగాణ-వర్గల్



గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి రూ.5 కోట్లు మంజూరీ చేసినట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. సోమవారం తునికి కాల్సాలో సీసీ రోడ్డు పనుల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజల అవసరాలకు ప్రాధాన్యత ఇస్తూ ఈ నిధులను వివిధ గ్రామాలలోని సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణానికి కేటాయిస్తున్నట్లు చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే కేసీఆర్ హయాంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు పూర్తి చేయడానికి ఫాంహౌజ్ వీడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మోహన్, మండల పార్టీ అధ్యక్షులు సందీప్ రెడ్డి, యూత్ అధ్యక్షులు పంజాల సాయి కిరణ్ గౌడ్, నాయకులు విద్యాకుమార్, శ్రీరాం నరసింహులు, శ్రీనివాస్ రెడ్డి, కొండల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వరి పొలం నాశనం చేసిన దుండగులు

నవతెలంగాణ-అక్కన్నపేట



అక్కన్నపేట మండలం గొల్లకుంట గ్రామంలో రైతు చాడ రాజిరెడ్డి వరి పొలంలో గడ్డి మందు చల్లి దుండగులు ఎవరో పొలమంతా నాశనం చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సోమవారం రైతు మీడియాతో మాట్లాడుతూ.. నాకు ఉన్నటువంటి 30 గుంటల పొలంలో వరి పొలం సాగు చేశానని, రోజులాగే పొలానికి నీళ్ల పెడుతూ వస్తున్నారని అన్నారు. శనివారం పొలం దగ్గరికి వెళ్లేసరికి అంతా ఎండిపోయి ఉందన్నారు. ఎవరో దుండగులు పొలంలో గడ్డి మందు చల్లారని నిర్ధారించుకొని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని తెలియజేశారు. నా మీద కోపం ఉంటే నాతో కొట్లాడాలి కానీ పొలాన్ని నాశనం చేస్తే వారికి ఏమొస్తుందని కన్నీటి పర్యంతమయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు అనుమాండ్ల రాజిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజు, వెంకటయ్య, కనుకయ్య లక్ష్మయ్య, తదితరులు, పాల్గొన్నారు.

నరేందర్ రెడ్డినీ భారీ మెజారిటీతో గెలిపించాలి







నవతెలంగాణ-నంగునూరు



పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలని మండల ఎమ్మెల్సీ ఇన్చార్జిలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మల యాదగిరి, పయ్యావుల ఎల్లం యాదవ్, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి పిలుపునిచ్చారు. సోమవారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు తప్పెట శంకర్ ఆధ్వర్యంలో ఘనపూర్, ఖాతా, కొండం రాజు పల్లి, గట్ల మల్యాల, అక్కెనపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పట్టభద్రులు సానుకూలంగా స్పందించి రాష్ట్ర ప్రభుత్వ చేపట్టిన 55 ఉద్యోగాలు నియమిం చటం జరిగిందన్నారు. తొందరలోనే నిరుద్యోగులకు ఉద్యోగుల నియామకాలు చేపడతారని వివరించారు. ఈ ఎన్నికల్లో నరేందర్ రెడ్డికి మొదటి పాదయాత్ర ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు అనరాజు నాగరాజు, యువజన కాంగ్రెస్ నాయకులు చెలికాని యాదగి రి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రాగుల కృష్ణ, బీసీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్, నంగునూరు మండల ఉపాధ్యక్షులు గోనెపల్లి శివ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట

ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డినీ భారీ మెజారిటీతో గెలిపించాలని చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని తుక్కాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి మద్దతుగా దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి మెదక్, నిజామా బాద్, కరీంనగర్, ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి (1) ప్రాధాన్యతగా మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-దుబ్బాక

రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ ఏర్పడ్డ ఏడాది కాలంలోనే 55 వేల ఉద్యోగాల్ని భర్తీ చేశామని, రాబోవు రోజుల్లో మరిన్ని ఉద్యోగాలు కల్పిస్తామని, నిరుద్యోగులకు అండగా తమ సర్కారు ఉంటుందని కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. సోమవారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని పలు ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో, మున్సిపల్ పరిధిలోని లచ్చపేటలో మోడల్ స్కూల్లో టీపీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మటి సంబయ్యతో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్ర ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట కూడవెల్లి ఆలయ చైర్మెన్ ఉషయ్యగారి రాజిరెడ్డి, కాంగ్రెస్ దుబ్బాక మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు కొంగర రవి,కడ్దూరి నరేందర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటస్వామిగౌడ్,సీనియర్ నాయకులు అనంతుల శ్రీనివాస్, మంద శ్రీనివాస్ ఏలూరి కమలాకర్,ఆకుల భరత్,మట్ట కిషన్ రెడ్డి,బాస మధు, పలువురున్నారు.

నవతెలంగాణ-సిద్ధిపేట

మతం పేరిట ముసుగులో వస్తున్న బీజేపీకి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుదామని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ, పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్‌లు అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పొన్నాల లోని ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాలలో, కోర్టులో బార్ అసోసియేషన్ సభ్యులతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశ ప్రజలను బీజేపీ మతం పేరిట మోసం చేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చి 11 ఏళ్ల గడుస్తున్న కనీసం ఒక్క నోటిఫికేషన్ వేయకుండా నిరుద్యోగులను నట్టేట ముంచుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 56వేల ఉద్యోగాలను అందించారని అన్నారు. 27న జరిగే ఎన్నికల్లో నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గయ్యాజుద్దీన్, అజ్మత్, బాబా, రాకేష్, మధు, వహాబ్, సాయి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి

కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీగా వుట్కూరీ నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని టీపీసీసీ సభ్యుడు, మానకొండూర్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ గాడిపల్లి రఘువర్ధన్ రెడ్డి ఉపాధ్యాయులను కోరారు. సోమవారం మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ మ, ప్రయివేట్ పాఠశాలలను స్థానిక కాంగ్రెస్ శ్రేణులతో కలిసి సందర్శించి ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మద్దతుగా ఓట్లు అభ్యర్థించారు. మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి,నాయకులు ఒగ్గు దామోదర్, లింగాల శ్రీనివాస్, శానగొండ శరత్, ఏఎంసీ వైస్ చైర్మెన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు బండిపెల్లి రాజు, మచ్చ కుమార్, పులి సంతోష్, మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య, ఆయా గ్రామాల పార్టీ శ్రేణులు హాజరయ్యారు.

పీఏసీఎస్ సేవలు ప్రశంసనీయం

- పీఏసీఎస్ కార్యాలయ సందర్శనలో నాబార్డు బృందం
- అభినందనలు తెలిపిన చైర్మెన్ తన్నీరు శరత్ రావు

నవతెలంగాణ-బెజ్జంకి



రైతులకు పీఏసీఎస్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని నాబార్డు బృందం సభ్యులు కొనియాడారు. సోమవారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయ భవనాన్ని నాబార్డు బృందం సభ్యులు సందర్శించి భవన నిర్మాణం, సీఎస్సీ, దీర్ఘకాలిక,స్వల్పకాలిక, వ్యవసాయ రుణాలు, ఎరువులు, రైతులకు వ్యవసాయ సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాల వంటి వివరాలు తెలుసుకున్నారు. చైర్మెన్ తన్నీరు శరత్ రావు సారథ్యంలో నిర్మించిన నూతన పీఏసీఎస్ భవన నిర్మాణం, పెట్రోలు బంకుల నిర్వహణపై బృందం సభ్యులు సంతృప్తి వ్యక్తం చేసి అభినందించారు. అనంతరం పాలకవర్గం సభ్యులు బృందం సభ్యులను శాలువ కప్పి సన్మానించి అభినందనలు తెలిపారు. నాబార్డు మేనేజర్లు రమేశ్ బాబు, సీసీ హరియస్, సీడీ నిధి తివారి, బీసీజీ కన్సల్టెంట్ ఆర్యన్ సక్సేనా, టీఎస్ఆర్‌టీ కామేశ్వర్ రావు, డీడీఎం జయ ప్రకాశ్, దిలిప్ చంద్ర, డీజీఎం సత్య ప్రసాద్, పాలక వర్గ సభ్యులు తిరుపతి రెడ్డి, నరేష్ బాబు, శ్రీనివాస్ రెడ్డి, భూమయ్య, బాలనర్సు, రాజేశం, బ్రాంచ్ మేనేజర్ ప్రవీణ్ కుమార్,ఫీల్డ్ ఆఫీసర్ దుర్గప్రసాద్, సీఈఓ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

రూ.21.60 లక్షల దీర్ఘకాలిక రుణం అందజేత..

దీర్ఘకాలిక రుణాల అందజేతలో రైతు గాదె రాజుకు రూ.21.60 లక్షల విలువైన హార్వేస్టరును నాబార్డు బృందం సభ్యుల సమక్షంలో చైర్మెన్ తన్నీరు శరత్ రావు అందజేశారు. దీర్ఘకాలిక రుణాలను రైతులు సద్వినియోగం చేసుకో వాలని శరత్ రావు సూచించారు.

తాత్కాలిక ఆనందంతో జీవితం నాశనం చేసుకోవద్దు

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్



తాత్కాలిక ఆనందలకు అలవాటు పడి విద్యార్థులు జీవితాన్ని నాశనం చేసుకోవద్దని హుస్నాబాద్ ప్రొబిషనరీ ఎస్ఐ సౌజన్య సూచించారు. సోమవారం హుస్నాబాద్ పట్టణంలోని నవభారత్ హై స్కూల్‌లో విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, సైబర్ నేరాలు, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్ నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దని సూచించారు . తెలిసి తెలియని వయసులో ప్రేమ పెళ్లి అంటూ జీవితాలు నాశనం చేసుకోవద్దని, తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. పెద్దలను గురువులను గౌరవించాలని సూచించారు. ఇష్టపడి చదివే వారు తప్పకుండా ప్రయోజకులు అవుతారని వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ రవి, హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య , హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుల్ ప్రశాంతి, కానిస్టేబుల్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

త్రిశక్తి దేవాలయాలకు విరాళం

నవతెలంగాణ-ములుగు : గజ్వేల్ నియోజకవర్గంలోని ప్రజ్ఞాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న త్రిశక్తి దేవాలయాలకు సోమవారం ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి రూ.21 వేలు విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రజ్ఞాపూర్ ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ.. వారి కుటుంబ సభ్యులందరికి , అమ్మవార్ల ఆశీర్వాదం ఎల్లవేళలా ఉండాలని, ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నగేష్ తదితరులు పాల్గొన్నారు

ఎకరాకు 6 క్వింటాళ్ల కందుల కొనుగోలుకు ఆదేశాలు

నవతెలంగాణ-సిద్ధిపేట

కంది పంట రైతులకు ప్రభుత్వం నిర్ణయం కొంత ఊరట ఇచ్చిందని చెప్పవచ్చు. ప్రభుత్వం కందికొనుగోలను ఎకరాకు 3.3 క్వింటాళ్ల మాత్రమే కొనుగోలు చేయాలని చెప్పి, మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేసింది. కానీ గతంలో ఎకరాకు రైతుల నుండి 6 క్వింటాళ్ల వరకు ప్రభుత్వం కందులు కొనుగోలు చేసింది. దీంతో ఈసారి కూడా 6 క్వింటాలు కొనుగోలు చేయాలని రైతులు, తెలంగాణ రైతు సంఘం ప్రభుత్వాన్ని కోరింది. ప్రభుత్వం ఎకరాకు 6 క్వింటాళ్ల కందులు కొనుగోలు చేయాలని మార్క్ఫెడ్ అధికారులకు మౌఖిక ఆదేశాలు జారి చేసినట్లు తెలిసింది. సోమవారం నుంచి మార్కెట్లల్లో రైతుల నుండి ఆరు క్వింటాళ్లు కొనుగోలు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ విషయమై జిల్లా మార్క్ ఫెడ్ అధికారి క్రాంతిని వివరణ అడగగా, ప్రభుత్వం నుండి మౌఖిక ఆదేశాలు వచ్చాయని, రైతుల నుండి 6 క్వింటాళ్ల కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు.

నేడు మర్పడగలో పద్య పుస్తకావిష్కరణ



నవతెలంగాణ-సిద్ధిపేట

కృష్ణంవందే జగద్గురుమ్ సాహితీపరిషత్ సభ్యులు రాసిన పద్య కదంబ సంకలన పుస్తకం విబుధసంసర్గ మర్పడ్గ విజయదుర్గ మకుటంతో శ్రీసంతానమల్లికార్జున స్వామి, విజయదుర్గామాత దేవాలయముల నిర్వహణమండలి సౌజన్యంతో ప్రచురితమైన సంకలనమును మరపడగా క్షేత్రంలో ఆవిష్కరింపబడుతుందని కృష్ణంవందే జగద్గురుమ్ అధ్యక్షులు సింగీతం నర్సింహారావు తెలిపారు. డా చెప్పెల హరినాథశర్మ, జిల్లా విద్యాశాఖాధికారి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమీష్నర్ అశ్రిత్ కుమార్, చేతులమీదుగ పుస్తకవిష్కరణ జరుపబడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సాహితీ సంస్థలబాధ్యులు, కవులు, రచయితలు విచ్చేసి సభను విజయవంతం చేయాలని కోరారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-గజ్వేల్



బాధిత కుటుంబాన్ని సోమవారం ఎఫ్డీసీ మాజీ చైర్మెన్ ప్రతాప్‌రెడ్డి పరమర్శిం చారు. మున్సిపల్ పరిధిలో 15వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ నాయకులు మేతుకు సాయిబాబా కుమారుడు లిఖిత్ కొంపల్లి లోని మిడి వన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకొని ఆయనను పరామర్శించారు.

నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని ముత్తన్నపేట గ్రామానికి చెందిన బొర్ర బుచ్చవ్వ ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందింది. సోమవారం స్వేరోస్ రాష్ట్ర కో కన్వీనర్ గడిపే రాజు, ప్రధాన కార్యదర్శి దారమల్ల ప్రకాశ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు అక్కనపెల్లి శిరీష, జిల్లా నాయకులు బోనగిరి ప్రభాకర్, స్వేరోస్ జిల్లాధ్యక్షుడు ఉప్పులేటీ బాబు, ఐబీటీ డైరెక్టర్ డాక్టర్ బొంకూరి జాన్, జీవాన్ ఎవాజీలికల్ మినిస్ట్రీస్ సెంట్రల్ చర్చి పాస్టర్స్ ఎరవెళ్లి మోజేస్, ఒరుగంటి విక్కీ, ప్రవీన్ స్వేరో, తడగొండ అంజయ్య బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మృతురాలి చిత్రపటానికి పూలతో నివాలర్పించారు.



భద్రాచల దేవస్థాన 250కిలోల వడ్లకు పూజలు

-2 లక్షల మంది భక్తులకు ప్యాకెట్లు సిద్ధం చేస్తున్నాము

నవతెలంగాణ-గజ్వేల్



భద్రాచలం దేవస్థానం నుంచి వచ్చిన 250కిలోల గోటి తలంబ్రాలు వడ్లకు సోమ వారం అద్దాల మందిరం వద్ద శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామ కోటి రామరాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న భక్తులకు సోమవారం అందించడానికి వడ్ల ప్యాకెట్లు సిద్ధం చేస్తున్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం









నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు బిసి కాలనీ ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రధానోపా ధ్యాయులుగా తనుశ్రీ, డీఈవో గా వంశీ, ఎంఈఓగా వర్షిణితో పాటు పలువురు విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఎంఈఓ తగిరెడ్డి దేశిరెడ్డి, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రామస్వామి గౌడ్‌లు హాజరై విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయపాల్ యాదవ్, ఉపాధ్యాయులు కవిత, శ్వేత, సీఆర్పీలు పెంటయ్య, మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక

అక్బర్ పేట-భూంపల్లి మండలం రామేశ్వరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహిం చుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు చెబుతూ అబ్బురపరిచారు. ఈ సందర్భంగా హెచ్ఎం నీలం శ్రీనివాస్ విద్యార్థులను అభినందించారు. ఉపాధ్యాయ బృందం ఇస్మాయిల్, కూరాకుల శ్రీనివాస్,మాడుగుల శ్రీనివాస్, రాజేశం, అమృత్, నర్మదా పలువురున్నారు.

నవతెలంగాణ-రాయపోల్

మండలంలోని రాంసాగర్ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాల దినోత్సవం సోమవారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి ముఖ్య అతిధిగా హజరై మాట్లాడుతూ ఒకరోజు ఉపాధ్యాయ బాధ్యతలను స్వీకరించడంతో విద్యార్థులు ఎంతో సంతోషంగా విద్యాబోధనలను తోటి విద్యార్థులకు అందజేశారన్నారు. ఈ సందర్భంగా డీఈఓగా సాయి తేజ్, ఎంఈఓగా ధనుష్, ప్రధానోపాధ్యాయులుగా నిఖిత నిర్వహించారు. మిగత ఐదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు విజయ, ఉపాధ్యాయులు సుధాకర్, శ్రీకాంత్ రెడ్డి, లావణ్య, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మండలం దాచారం ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవం విద్యార్థులు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల పాత్ర పోషించిన విద్యార్థులకు ప్రతిభను కనబరిచారు. ఈ కార్యక్రమంలో డీఈవోగా కీర్తన, మండల విద్యాధికారిగా స్వాతిక, ప్రధానోపాధ్యాయులు సాహితితో పాటు పలువులు విద్యార్థిని విద్యార్థులు స్వయం పరిపాలనలో పాల్గొని ప్రతిభ చాటారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్, ఉపాధ్యా యులు భూపాల్ రెడ్డి, రవికుమార్, సునీత, గంగ మని, వినీల తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కమిషనర్, రాష్ట్ర ప్రభుత్వం కుమ్మక్కై కుట్రలు

- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సర్ధార్ రవీందర్ సింగ్

నవతెలంగాణ-సిద్ధిపేట

ఎన్నికల కమిషనర్, రాష్ట్ర ప్రభుత్వం కుమ్ముక్కై కుట్రలు చేస్తున్నారని, బ్యాలెట్ పేపర్లో తనకు సీరియల్ నెంబర్ 4 రావాల్సి ఉండగా, 11 నెంబర్ ఇచ్చారని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ తెలిపారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు విద్య వ్యాపారం, పుస్తకాల వ్యాప్తర స్వలాభం కోసమే ఎన్నికల్లో పోటీ చేస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న నాయకులు మీకోసం ఏనాడైనా ధర్నాలు, రాస్తారోకోలు చేశారా అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ఓటరు వివరాలు బహిర తం చేస్తున్నారని, పూర్తి ఆధారాలతో బట్టబయలు చేశానని, ఆరోపించారు. ప్రతి ఒక్క పట్టభద్రులకు కేవలం ఒక రూపాయికే ఐదు లక్షల ఇన్సూరెన్స్ బీమా పథకాన్ని స్వయంగా అందజేస్త అని హామీ ఇచ్చారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బ్యాలెట్ నెంబర్ 11 పై తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించా



లని కోరారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి , న్యాయ వాది తేజ్ దీప్ రెడ్డి, కోమటిరెడ్డి, న్యాయవాది పిన్న రాములు, సిద్దిపేట కౌన్సిలర్ మనిదీప్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శివ పార్వతి కళ్యాణ మహెూత్సవానికి తరలి రావాలి

- చాముండేశ్వరి గురు దత్త పీఠం బ్రహ్మశ్రీ కొడకండ్ల శ్రీ రామ్ చరణ్ శర్మ గురూజీ

నవతెలంగాణ-దౌల్తాబాద్

శివపార్వతుల కళ్యాణ మహెూత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మహా దేవుడి ఆశీస్సులు తీసుకోవాలని చాముండేశ్వరి గురు దత్త పీఠం బ్రహ్మశ్రీ కొడకండ్ల శ్రీరామ్ చరణ్ శర్మ గురూజీ అన్నారు. సోమవారం దొమ్మాట, గాజులపల్లి సమీప కైలాసపురంలో నూతనంగా నిర్మిస్తున్న దక్షిణ కాశీ



కైలాసేశ్వర ఆలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఈనెల 26న శివరాత్రి పండుగ పర్వదినాన పురస్కరించుకుని ఆలయంలో పార్వతుల కళ్యాణానికి ప్రత్యేక పూజలు ప్రారంభమవుతాయన్నారు. ఆలయంలో స్వామికి అభిషేకం, కుంకుమార్చన మహాదేవుడికి, అభిషేకం వంటి పూజలు ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఉత్సవాల్లో పాల్గొనే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా సకల వసతులతో సర్వంగ సుందరంగా ఆలయ కమిటీ సభ్యులు సిద్ధం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో గాజులపల్లి మాజీ సర్పంచ్ అప్పవారి శ్రీనివాస్, వెంకట్ రెడ్డి,కమిటీ సభ్యులు కుమ్మరి కనకయ్య, షబ్బీర్, సలీం, విష్ణు, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలకు ముస్తాబైన శంభుగుట్ట ఆలయం

- ఎత్తయిన గుట్టపై వెలసిన ఆలయం.
- మూడు రోజులపాటు శివరాత్రి జాతర ఉత్సవాలు
- ఏర్పాట్లు పూర్తిచేసిన ఆలయ కమిటీ చైర్మెన్ ఆది వేణుగోపాల్

నవతెలంగాణ-దౌల్తాబాద్

మండల కేంద్రంలోని శంభు లింగేశ్వర ఆలయం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అందంగా ముస్తాబు చేశారు. ఈ మూడు రోజులపాటు శివరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఎత్తైన గుట్టపై స్వయంభుగా వెలసిన శంభు లింగేశ్వర స్వామి కోరిన కోరికలు తీర్చే దైవంగా ప్రసిద్ధిగాంచాడు. ప్రతి సంవత్సరం శివరాత్రికి మూడు రోజులపాటు జాతర నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలకు ప్రతి ఏటా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు. భక్తుల సౌకర్యం కోసం ఉత్సవ కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయ ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. ప్రత్యేకంగా



లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు మంచినీటి వసతిని ఏర్పాటు చేశామని ఆలయ కమిటీ చైర్మెన్ ఆది వేణుగోపాల్ తెలిపారు.